11th YEAR ANNIVERSARY CELEBRATING

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 91 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప ఆదివారం 7 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :91 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SUN 7 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?... సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?

## సీఎం చంద్రబాబు ఫైర్

- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" ద

అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

**నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. "ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్క ృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

**రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు**

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సతాలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వఛ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

---

## సినిమాలు, ఓటీటీ సిరీస్ లు...

### గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు

- ఎకో టూరిజం, ఉద్యాన పంటల ద్వారా ఉపాధి కల్పనకు సూచన
- ఉపాధి హామీ పథకంతో ఉద్యాన పంటల అనుసంధానం
- ఏజెన్సీలో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించాలని దిశానిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల ఆదాయ మార్గాలను పెంచే దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కానారేన్స్ నిర్వహించిన ఆయన,

వివరాలు 2లో..

---

## అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం

### ఎయిర్‌లైన్స్‌కు మంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరిక



- ఇండిగో విమాన సర్వీసులు డౌన్
- ఇదే అదనుగా ఛార్జీలు పెంచేసిన ఇతర ఎయిర్ లైన్స్ సంస్థలు
- హెచ్చరిక ప్రకటన జారీ చేసిన కేంద్రం

వివరాలు 2లో..

---

## ఆ పరిస్థితులే హసీనాను ఇక్కడికి తీసుకొచ్చాయి



- భారత్‌లో షేక్ హసీనా ఉండటం ఆమె వ్యక్తిగత నిర్ణయమన్న జైశంకర్
- ప్రత్యేక పరిస్థితుల వల్లే ఆమె భారత్‌కు వచ్చారని వెల్లడి
- గతేడాది బంగ్లాదేశ్‌లో హింస తర్వాత భారత్ చేరుకున్న హసీనా

వివరాలు 2లో..

---

## 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?

- జగన్ మాఫియా నాయకుడే కానీ, రాజకీయ నాయకుడు కాలేడన్న ఆనం
- పాల చుక్క లేకుండా నెయ్యి తయారుచేశారని ఎద్దేవా
- తిరుమల ప్రక్షాళనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ఒక మాఫియా నాయకుడే తప్ప, ఎప్పటికీ రాజకీయ నాయకుడు కాలేరని తీవ్రంగా దుయ్యబట్టారు.

వివరాలు 2లో..

---

## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**పెన్ పవర్ డెస్క్:**బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల

వివరాలు 2లో..

---

## ఇండియా కూటమి వెంటిలేటర్ పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**'ఇండియా' కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన ప్రశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

---




## ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు

### కేంద్రం కొత్తగా నిర్ణయించిన టికెట్ రేట్లు ఇవే!

- రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- విమాన టికెట్లపై గరిష' ధరల పరిమితి విధిస్తూ కీలక ఆదేశాలు
- దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 వరకు గరిష' ఛార్జీల నిర్ణయం
- అధిక డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచన

వివరాలు 2లో..

---

## ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

- రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం
- పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ
- ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ
- ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు.

వివరాలు 2లో..



---

## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్



- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి
- ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్

వివరాలు 2లో..




# రాజా.. పాయల్.. ఇంకెవరు భయ్యా?

తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతట్టుతప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.

**సీఎంపై ప్రశంసలు...**

మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడమే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

**జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు...**

తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

# 9 నోట్ల దొంగతనానికి 14 కోట్లు రాజీనా?

- మొదటి పేజీ తరువాయి

తిరుమల శ్రీవారి సొమ్మును కూడా దోచుకున్నారని, దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ ప్రవర్తన ఉందని ఆయన మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు.తిరుమల పరకామణిలో కేవలం 9 నోట్లు దొంగిలించిన కేసులో రూ.14 కోట్లకు ఎలా రాజీ కుదిర్చారని జగన్‌ను ప్రశ్నించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను వైసీపీ నేతల పేర్ల మీద రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని ఆరోపించారు. వీడియో సాక్ష్యాలున్నా దీన్ని చిన్న దొంగతనమని జగన్ కొట్టిపారేయడం విడ్డూరంగా ఉందన్నారు. "దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని, ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్" అని తీవ్రంగా విమర్శించారు.

వైసీపీ హయాంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కూడా ఆనం ప్రస్తావించారు. ఒక్క చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేయడం ప్రపంచంలోనే 9వ వింత అని ఎద్దేవా చేశారు. ఈ కల్తీ నెయ్యికి టెండర్లు పిలిచి, కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ వ్యవహారాన్ని గుర్తించి చర్యలు తీసుకుందని తెలిపారు.

ఐదేళ్ల పాలనలో జగన్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని డ్రగ్స్, లిక్కర్, భూ మాఫియాలను పెంచి పోషించారని ఆనం ఆరోపించారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమని విమర్శించారు. ప్రజలను, రాష్ట్రాన్ని దోచుకుని చివరికి దేవుడిని కూడా వదల్లేదని, ఇప్పటికైనా జగన్ స్వామివారికి క్షమాపణ చెప్పాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగిస్తామని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# అడ్డగోలు ఛార్జీలు వసూలు చేస్తే ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం

ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో... కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల ద ృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు.

**కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటన**

ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను ఉపయోగించాలని నిర?యించింది. ఇందులో భాగంగా, ప్రభావితమైన అన్ని మార్గాల్లో విమాన ఛార్జీలు న్యాయబద్ధంగా, సహేతుకంగా ఉండేలా చూడటానికి కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది.

ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది.

టికెట్ ధరలపై ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట పరిమితులను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. పరిస్థితి పూర్తిగా చక్కబడేంత వరకు ఈ ధరల నియంత్రణ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్కెట్‌లో ధరల క్రమశిక్షణను కాపాడటం, కష్టాల్లో ఉన్న ప్రయాణికులను దోపిడీ నుంచి రక్షించడం ఈ నిర?యం యొక్క ముఖ్య ఉద్దేశం.

అత్యవసరంగా ప్రయాణించాల్సిన వ ృద్ధులు, విద్యార్థులు, రోగులు వంటి వారు ఈ సమయంలో అధిక ఛార్జీల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర?యంతో ప్రయాణికులకు భారీ ఊరట లభించనుంది.

# ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసులకు అంతరాయం కలగడంతో విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ, విమాన ఛార్జీలపై గరిష‘ ధరల పరిమితి విధిస్తూ శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఇండిగో విమాన సర్వీసులు పెద్ద ఎత్తున రద్దు కావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదే అదనుగా కొన్ని విమానయాన సంస్థలు టికెట్ల ధరలను అమాంతం పెంచేశాయి. సాధారణంగా రూ.5,000 నుంచి రూ.7,000 మధ్య ఉండే ఢిల్లీ-బెంగళూరు టికెట్ ధర ఏకంగా లక్ష రూపాయలకు చేరడంపై కేంద్రం సీరియస్ అయింది. ఈ సంక్షోభ సమయంలో విమానయాన సంస్థలు అవకాశవాదంగా వ్యవహరించకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

**కొత్త నిబంధనల ప్రకారం, ఎకానమీ క్లాస్ టికెట్లకు దూరాన్ని బట్టి గరిష‘ ధరలను ప్రభుత్వం నిర్ణయించింది.**

500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి గరిష‘ ఛార్జీ రూ.7,500.
500 నుంచి 1,000 కిలోమీటర్ల మధ్య రూ.12,000.
1,000 నుంచి 1,500 కిలోమీటర్ల మధ్య రూ.15,000.
1,500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు గరిష‘ంగా రూ.18,000గా నిర?యించారు.

పరిస్థితి చక్కబడే వరకు లేదా తదుపరి సమీక్ష వరకు ఈ ధరల పరిమితి అమలులో ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్ వెబ్‌సైట్లు, యాప్‌లు, థర్డ్-పార్టీ పోర్టల్స్ సహా అన్ని రకాల బుకింగ్‌లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లో అదనపు వనరులను కేటాయించాలని, అన్ని ధరల శ్రేణుల్లోనూ టికెట్లు అందుబాటులో ఉంచాలని విమానయాన సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది.

# ఆ పరిస్థితులే హసీనాను ఇక్కడికి తీసుకొచ్చాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఉండటం పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని, ఆమె దేశానికి రావడానికి దారితీసిన 'ప్రత్యేక పరిస్థితులే' ఈ విషయంలో కీలక పాత్ర పోషించాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. జరిగిన హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో జరిగిన భారీ హింసాత్మక ఘటనల నేపథ్యంలో, 15 ఏళ్ల పాటు సాగిన షేక్ హసీనా పాలన ముగిసింది. ఆ సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. కాగా, గతేడాది జరిగిన విద్యార్థి నిరసనలపై ఆమె ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించిందన్న ఆరోపణలతో, 'మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు' పాల్పడ్డారని నిర్ధారిస్తూ ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ గత నెలలో ఆమెకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. నేపథ్యంలో 'ఆమె కోరుకున్నంత కాలం ఇక్కడ ఉండవచ్చా?' అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ఆమె ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చారు. ఆమె భవిష్యత్తు విషయంలో ఆ పరిస్థితులే ఒక ముఖ్యమైన అంశం. అయితే, దీనిపై అంతిమ నిర?యం ఆమెనే తీసుకోవాలి" అని వివరించారు.ఇరు దేశాల సంబంధాలపై మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో విశ్వసనీయమైన ప్రజాస్వామ్య ప్రక్రియ జరగాలన్నదే భారత్ వైఖరి అని జైశంకర్ స్పష్టం చేశారు. "బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పాలకులు గత ఎన్నికల విధానంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎన్నికలే సమస్య అయితే, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే మొదటి ప్రాధాన్యత కావాలి. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ఏర్పడిన ప్రభుత్వం ఇరు దేశాల సంబంధాలపై సమతుల్య ద ృక్పథంతో ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన అన్నారు.

# ఈ సమావేశాల్లో కూడా ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు.

షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు.విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని

పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు."రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# సినిమాలు, ఓటీటీ సిరీస్ లు... గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. గిరిజన అభివ ృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని స్పష్టం చేశారు.అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వాటి తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గిరిజనుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని పవన్ తెలిపారు. అదేవిధంగా, ఏజెన్సీలోని జలపాతాలు, అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివ ృద్ధి చేసి ఎకో టూరిజం ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూరుతుందని, ఏజెన్సీలో ఆర్థిక వ ృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో సినిమా, ఓటీటీ ప్రాజెక్టుల షూటింగ్‌లను ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించవచ్చని తెలిపారు.గంజాయి సాగు నిర్మూలన అంశంపై కూడా సమీక్షించిన పవన్, గిరిజనులు ఆ వైపు వెళ్లకుండా వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన అభివ ృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రతి నెలా నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారుల సమన్వయంతో గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- మొదటి పేజీ తరువాయి

భూమిని కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు.

బీహార్ ప్రభుత్వ నిర?యం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర?యంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరద ృష్టికి, సహకారానికి హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు

# భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- మొదటి పేజీ తరువాయి

మెషిన్ గన్స్ (ఎల్ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది.పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్కాట్జ్ పేర్కొన్నారు.గత ఏడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నామని స్కాట్జ్ తెలిపారు. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు.క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా, తమ సంస్థ రెండో బిడ్డర్ అని తెలిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# ఇండియా కూటమి వెంటిలేటర్ పై ఉంది

- మొదటి పేజీ తరువాయి

కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అదుతేంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు.ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# భావితరాలకు ఆదర్శనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**- ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



**అనంతపురం,పెన్ పవర్ డిసెంబరు 6 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్&మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎస్ఎస్పిడిసిఎల్ పరిధిలోని అనంతపురం సర్కిల్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారని, సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన కృషి అభినందనీయమని తెలిపారు. సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్స్&ఐటి పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్ వి. విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పద్మనాభ పిళ్ళై, రవి శంకర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



**నంద్యాల,పెన్ పవర్ డిసెంబర్ 06 :** నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్లో స్క్రబ్ టైపస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి డిఎంహెచ్వో వెంకటరమణ రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. తెలిపారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధికి ప్రత్యేక లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్సీసైక్లిన్ లేదా అజీథ్రోమైసిన్ వంటివి వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వ్యాధి నివారణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమైనందున ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. పొలాలు, గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిచేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు, మూసివున్న బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

గ్రామాల్లో నేలపై కూర్చోవడం తప్పనిసరి అయితే గుడ్డ లేదా పరుపు ఉపయోగించాలని, ఇళ్ల చుట్టూ గడ్డి, పొదలు తొలగించి శుభ్రతను కాపాడాలన్నారు. అలాగే గ్రామ పరిసరాల్లో మైట్ నివాసాలను తగ్గించేందుకు అవసరమైన చోట కీటకనాశకాలు ఉపయోగించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యక్తి నుంచి వ్యక్తికి పాకదని, ఇది పూర్తిగా చిగ్గర్ కాటు ద్వారా మాత్రమే వస్తుందని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జ్వరం ఎక్కువ రోజులు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే సంప్రదించి అవసరమైన చికిత్స పొందేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో

# అభివృద్ధికి బాటలు

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




**కడప పెన్పవర్, డిసెంబర్ 6 :** ప్రజాప్రతినిధులు, అధికారులు అంకిత భావం, కార్యదీక్షతో ముందడుగు వేసి.. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్చి చేసి.. ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని.. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతోపాటు, ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా.. రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పి చైర్మన్ రాంగోవింద రెడ్డి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది జిల్లా రైతులకు శుభతరుణమే అని చెప్పవచ్చన్నారు. ఆశించిన స్థాయిలో వర్షాలు పడడంతో అన్ని జలాశయాల్లో పూర్తి సామర్థ్యంతో నీరు నిల్వ ఉందన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు.

మరో రెండు కార్లు పంటల సాగుకు కూడా అవసరమైన జలాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా... అధికంగా పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు అన్ని రకాల పంటలకు ఎకరాకు 30-40 వేల రూపాయల వరకు సబ్సిడీతో సూక్ష్మ సేద్య పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు. మన జిల్లాలో కేవలం ఎగుమతులకు మాత్రమే ఉపయోగపడే కెపి ఉల్లి రకం పంటను ఈ సారి అధికంగా పండించడం జరిగిందన్నారు. బంగ్లాదేశ్, సౌత్ ఈస్ట్ దేశాలకు కొన్ని విదేశాంగ ఎగుమతుల సమస్యల కారణంగా ఎగుమతులు ఆగిపోవడం జరిగిందని, కేపీ రకం అధిక దిగుబడిని నిల్వచేసే కాకపోవడంతో.. కొంతమేర రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని దాదాపు 14 వేల ఎకరాలు ఉల్లిరైతులకు ఇన్ పుట్ సబ్సిడీని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించి రైతులను ఆదుకోనుందన్నారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి అవసరమైన కాకుండా మార్కెటింగ్ వ్యవస్థపై కూడా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలో ప్రధాన ఉద్యాన పంట అయిన అరటి పంట కూడా మరో నెలలో దిగుబడి అందే అవకాశం ఉందని, ఒక వారం పాటు ట్రేడర్స్ ద్వారా కొనుగోలు చేయనున్నామన్నారు. స్థానిక మార్కెట్తో పాటు దేశ విదేశీ మార్కెటింగ్ అవకాశాలను తెలుసుకుని లాభదాయకంగా అమ్మకాలు చేపట్టాలన్నారు. మనకు అందుబాటులో ఉన్న వనరుల దృష్ట్యా ఉద్యాన పంటల సాగుకు విశిష్టమైన అనుకూలతలు జిల్లాలో ఉన్నాయన్నారు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక ఆదాయాన్ని, అర్థిక ఎదుగుదలను అందించే ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రైతుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఒకే పంట కాకుండా బహుళ పంటలను సాగులోకి తేవడం ద్వారా నష్టాలను అరికట్టవచ్చన్నారు. రైతులు అధిక లాభాపేక్షతో.. అధిక ఎరువులను వాడకుండా, వ్యవసాయ, ఉద్యాన అధికారుల సూచనల మేరకు అవసరమైన మోతాదులోనే ఎరువులను వాడాలని, ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అవసరం లేనిచోట్ల ప్రధాన రాష్ట్ర, జాతీయ రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.

# విద్యార్థులు అంబేద్కర్‌ను అనుసరించాలి

**- ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



**కడప పెన్ పవర్ డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రమశిక్షణ పట్టుదల చదువుల పట్ల ఆకాంక్షను అర్థం చేసుకొని అనుసరించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, సమాన అవకాశాల విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ముందుగా ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి విద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కీనోట్ స్పీకర్ హైదరాబాద మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ హిందీ, స్కూల్ ఆఫ్ లాంగ్వేజ్ లింగ్విస్టిక్స్, ఇండొలజీ ప్రొఫెసర్ జి.వి. రత్నాకర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రొఫెసర్ కె .గంగయ్య, ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంఎం వినోదిని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సురభి సెమినార్ హాల్లో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఒకసారి బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంతో పాటు న్యాయ శాస్త్రం పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ ఇలా ఐదు సబ్జెక్టులలో ఆయన ప్రావీన్యుడని, ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఆయన విద్యను అభ్యసించాడని తెలిపారు. లండన్ లైబ్రరీలో చదివిన ముగ్గురిలో లెనిన్ మార్క్స్ తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరన్నారు. ప్రొఫెసర్ కే గంగయ్య మాట్లాడుతూ మత విషయాల పట్ల జాగ్రత్త వహించాలని గుర్తు చేశారు. సమకాలిన సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి విశ్లేషించారు. కీనోట్ స్పీకర్ ప్రొఫెసర్ జివి రత్నాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలోని అసమానతలపై పోరాడాడని తెలిపారు. ప్రశ్నల్ని ఆయుధాలుగా మలుచుకోవాలని అంబేద్కర్ సూచించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు జాతికి ఉపయోగపడాలన్నారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ , ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.ఎం. వినోదిని, సభ్యులు డాక్టర్ పి.వి. వరప్రభాకర్, డాక్టర్ ఎం. మమత, డాక్టర్ ఎన్. గణేష్ నాయక్, డాక్టర్ గంగయ్య, ఆచార్య పిఎస్ షావలి ఖాన్, ఆచార్య విజయభారతి, డా. వెంకటరామిరెడ్డి , విద్యార్థులు అధ్యాపకుల పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదు

**- ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, పెన్ పవర్ డిసెంబర్ 06 :** స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్య బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి వ్యాప్తి గురించి కలెక్టర్ ఆరా తీశారు.నవంబర్ నెల, ఈ రోజు వరకు 44 పాజిటివ్ కేసులు వచ్చాయని, అందరికీ చికిత్స అందించామని 39 మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం 5 మంది ఆసుపత్రిలో ఉన్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని,అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు. ఈ వ్యాధి తీవ్రమైనది కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఒరియెంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు.

మైట్ అనే కీటకం కాటు వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఏదైనా కాటు కనిపించిన వెంటనే సమీపంలోని PHCకి వెళ్లి చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీరనొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) లక్షణాలు ఉంటాయని, వెంటనే సమీప PHC/UPHCను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. GGH కర్నూలులో పరీక్ష చేసి కన్ఫర్మేషన్ చేసి, చికిత్స చేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు పొలాల్లో,పొదల్లో ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని,పూర్తిగా వొంటిని కప్పే ఫుల్ షర్టులు, వ్యవసాయంలో ఫుల్ రబ్బరు బూట్లు, ప్యాంట్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో GGH సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డా.ఉమాదేవి, ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

## నిత్య స్ఫూర్తి ప్రధాత

# డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురము, పెన్ పవర్ డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి.. భారతరత్న మన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అని.. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయునికి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం అందరికీ అనుసరణీయం అని, నేడు వారి మహా పరినిర్వాణ దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు వారి హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అండగా మార్గదర్శకులయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా తన పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర దేశాలైన యుకె, లండన్ లలో కూడా ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిత్య కృషీవలుడు అని అన్నారు. మన జిల్లాలో ముఖ్యముగా ఎస్సీ ఎస్టీ, ఇతర కమ్యూనిటీలలో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లి చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువుకునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సాంఘీక సంక్షేమ శాఖ ఎఎస్డబ్ల్యూఓలు ఎస్. రామునాయక్, శ్రీనివాసులు, రామ్మోహన్ అధికారులు సిబ్బంది, సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిసాయుధ దళాల

# సేవలు ప్రశంసనీయం

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, పెన్ పవర్ డిసెంబర్ 06 :** త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు సమానతరహా లేనివి అని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు. త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫిక్ అహ్మద్, పుష్పలత, క్యామరిన్తో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు. ప్రజల విరాళాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు...

# ప్రణాళికలు రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు, పెన్ పవర్, డిసెంబర్ 6 :** కర్నూలు ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో కర్నూలు స్మార్ట్ సిటీ అంశంపై మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని కర్నూలు ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిరంతర త్రాగు నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, పార్కులు, ఔటర్ రింగ్ రోడ్, ఫ్లై ఓవర్లు, రవాణా వ్యవస్థ, తదితర మౌలిక సదుపాయాలను ప్రణాళికలో చేర్చాలన్నారు. వీటిని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన జల శక్తి, అమృత్, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, స్వదేశీ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ తదితర పథకాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అందుకనుగుణంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్లు తయారుచేసి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి నిధులు విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా నిరంతర త్రాగు నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అలాగే నగరం లో పచ్చదనం పెంపు, స్వచ్ఛమైన గాలి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుంగభద్ర, హంద్రీ నది, కేసీ కెనాల్ లను పరిశుభ్రంగా ఉండే విధంగా కూడా చర్యలు ఉండాలన్నారు. జగన్నాథ గట్టుపై ఒక మంచి పార్క్, నగరంలో మూడు పార్కులు ఉండేలాగా ప్రణాళికలు ఉండాలన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నెలాఖరు లోపు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేసి, సంబంధిత శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, తద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రణాళికల రూపకల్పన లో మంత్రి టీజీ భరత్, ఇంచార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు బస్తి పాటి నాగరాజు ల సలహాలు కూడా తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇన్చార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాషా, డీఈలు గిరిరాజ్ పవన్ , కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**కడప పెన్ పవర్ డిసెంబర్ 6 :** శనివారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ గౌస్ లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, కడప జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి గారిని.. మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం, పూల మొక్కను అందజేసి అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్.

## వైవియులో పీజీ ప్రవేశాలకు 8 నుంచి స్పాట్ అడ్మిషన్లు

**కడప పెన్ పవర్ డిసెంబర్ 6 :** యోగివేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎంఏ, ఎం కామ్ ,ఎం ఎస్ సి) కోర్సులలో నేరుగా ప్రవేశాలను ఈనెల 8వ నుంచి 12వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్లు విశ్వవిద్యాలయ డైరెక్ట్ రేట్ అఫ్ అడ్మిషన్స్ డాక్టర్ టి లక్ష్మీప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్ మరియు 2 సెట్ల జిరాక్స్ కాపీలను, నిర్ణీత ఫీజుతో విశ్వవిద్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రాంగణంలో ఉన్న డైరెక్ట్ రేట్ అఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ -2025 రాసి అర్హత సాధించిన వారు, రాయని వారు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చున్నారు. తెలుగు-40, ఇంగ్లీషు -38, పొలిటికల్ సైన్స్-30, బయోకెమిస్ట్రీ-24, కామర్స్-38, ఎకనామిక్స్-44, సైకాలజి-30, జియాలజి-28 ఫిజిక్స్-34, మ్యాథమేటిక్స్- 33, జువాలజి-11, ఎన్విరాన్మెంటల్ సైన్స్ -32, బోటనీ-16, జెనిటిక్స్ - 26, ఫిజికల్ ఎడ్యుకేషన్ -43, మైక్రో బయలజి-6, కెమిస్ట్రీ-11, బయోటెక్నాలజీ - 1, మెటీరియల్ సైన్స్ అండ్ నానో చెక్నాలజి-33, సిస్టర్-32, కంప్యూటర్ సైన్స్-12, ఫుడ్ టెన్నలజి-5 జర్నలిజం-33, కాంపుటూషనల్ డేటా సైన్సు-33 జెరోణ ఉర్దూ -21 సబ్జెక్టుల వారిగా ఖాళీలు ఉన్నాయన్నారు.

## సిద్ధవటం ఒంటిమిట్ట కడప జిల్లాలో...

### - మంత్రి మండిపల్లికి వినతి




**సిద్ధవటం పెన్ పవర్ డిసెంబర్ 6 :** సిద్ధవటం మండలంలోని పలువురు టిడిపి నాయకులు ఈరోజు సిద్ధవటం ఒంటిమిట్ట రెండు మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని కోరుకుంటూ రవాణా మరియు యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ ని రాయచోటి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం కలిసి వినతి పత్రం అందించారు. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి మీ రెండు మండలాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని తగిన విధంగా న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ ఎక్స్ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , సింగిల్ విండో అధ్యక్షులు మాజీ క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరధ రామా నాయుడు భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు మాధవరం వన్ యూనిట్ ఇంచార్జ్ పెగడ హరి ప్రసాద్ తదితర టిడిపి నాయకులు కలిశారు.


### వైద్య మరియు పారామెడికల్ విద్యార్థినులకు

## శక్తి యాప్ మీద అవగాహన...



**అనంతపురం పెన్ పవర్ డిసెంబర్ 6 :** విద్యార్థినుల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం.. శక్తి యాప్ బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగ పడుతుందని శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్బాషా గారు చక్కగా వివరించారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు సైబర్ మోసాలపై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర సంబంధిత పోలీసు వారిని తక్షణమే సంప్రదించి పోలీస్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని తమ సెల్ ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్ఓఎస్ బటన్, డయల్ 100/112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ యొక్క సమస్యను ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పి సి పి ఎన్ డి టి ఆక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, పిల్లల మీద లైంగిక వేధింపులు, చైల్డ్ మ్యారేజెస్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ఇంటెండెంట్ డా.కే. ఎల్ సుబ్రహ్మణ్యం, డా.జి హేమలత, స్టాఫ్ నర్స్ లత, భాగ్యరాణి, నరేష్, శోభ, కృష్ణవేణి, సరోజ, 400 మంది మెడికల్, పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.




# రాజ్యాంగ రచనా శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్

## సీమ మాండలికానికి జీవం పోసిన కథకుడు శశిశ్రీ - ఆచార్య పి.పద్మ



**కడప పెన్ పవర్ డిసెంబర్ 6 :** భారతీయ సమాజాన్ని, వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ఉన్నతమైన రాజ్యాంగాన్ని మనకందించిన రాజ్యాంగ రచనా శిల్పి డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ అని, రాయలసీమ యాసలో కథలు రాసి సీమ మాండలికానికి జీవం పోసిన కథకుడు శశిశ్రీ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శనివారం భారత రాజ్యాంగ రూపకర్త డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి, ప్రముఖ సాహితీవేత్త శశిశ్రీ 68వ జయంతి కార్యక్రమం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, పరిశోధన కేంద్రం సిబ్బంది కలసి అంబేద్కర్, శశిశ్రీ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అన్నారు. ఆయన అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా సేవలందించారన్నారు. సాహితీలోకంలో శశిశ్రీగా ప్రసిద్ధుడైన షేక్ బేపారి రహంతుల్లా కవిగా, విమర్శకుడుగా, కథకుడుగా, పాత్రికేయుడుగా, సంపాదకుడుగా బహుముఖ ప్రతిభను కనబరచారన్నారు. ఆయన యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా కూడా పనిచేశారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడన్నారు. దార్శనికుడైన ఆయనను భారత ప్రభుత్వం మరణానంతరం భారతరత్న పురస్కారంతో గౌరవించిందన్నారు. శశిశ్రీ పల్లవి, శబ్దానికి స్వాగతం, జేబులో సూర్యుడు అనే వచన కవితా సంపుటాలు, దహేజ్, రాతిలో తేమ అనే కథాసంపుటాలు, చూపు (విమర్శ వ్యాససంపుటి) లాంటి రచనలు చేశారన్నారు. ఆయన సాహిత్యనేత్రం అనే పత్రికను తన సంపాదకత్వంలో నడిపారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా౹౹ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

### లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడి

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ శివరామకృష్ణ




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 6 :** విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం విద్యార్థి స్థాయి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ చిట్టూరి శివరామకృష్ణ సూచించారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లిలో గల ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ వార్షికోత్సవం నూతన విద్యార్థుల స్వాగతం కార్యక్రమం శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్టూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ స్ చైర్మన్ చిట్టూరి శివరామకృష్ణ కళాశాల చైర్మన్ ప్రగలపాటి కనక రాజు కరస్పాండెంట్ నాగమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సీనియర్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని వారి సూచనల మేరకు భవిష్యత్తుకు నాంది వేసుకోవాలని అన్నారు. స్నేహంతోనే వృద్ధిలోకి రావచ్చని అని అన్నారు. ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఫార్మసీ రంగం లో 100 సంవత్సరాల అనుభవం గల శివ రామకృష్ణ సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం సూచనలతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ఆధునిక లేబరేటరీ , గ్రంథాలయల ను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల వార్షికోత్సవని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ సృజిని, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ హారిక, అధ్యాపక బృందం కామేష్ డాక్టర్ పైడిరాజు ప్రేమ్ కుమార్ సంకీర్తన దీప్తి ప్రీతి శిరీష డాక్టర్ గణేష్ డాక్టర్ పవన్ అమరేంద్రబాబు రత్న జ్యోతి దివ్య సత్య కళ స్వర్ణ అలేఖ్య దుర్గ భవాని దివ్య క్రాంతి విజయ తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి తమ సూచనలను అందజేశారు.

## జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు






**కర్నూలు పెన్ పవర్ డిసెంబర్ 6 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్టాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు గురించి వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మ ృతి లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు.

నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడుతుందని, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. అలాగే విద్యార్థులందరికీ ప్రాథమిక హక్కులు స్వేఛ ే ల గురించి అవగాహన కలిగించారు.

సమానత్వము, న్యాయము, మానవ గౌరవం, మానవ హక్కుల కోసం మరియు రక్షణ కోసం యువత నిలబడాలని కోరారు. విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు గురైతే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారికి తక్షణ న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ సెక్రటరీ సుబ్బారెడ్డి,మేనేజింగ్ ట్రస్టీ రాఘవరెడ్డి, ట్రస్టీ ఏకంభర రెడ్డి,డైరెక్టర్ వై.మురళిధర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ నాగలక్ష్మి రెడ్డి, డెంటల్ డాక్టర్ పావని,కాలేజీ లెక్చరర్స్,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిసెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్..



**కర్నూలు పెన్ పవర్ డిసెంబర్ 6 :** జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఇన్సూరెన్స్ న్యాయ వాదులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కర్నూలు డిపో మేనేజర్స్, బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూసేకరణ కేసులు, బ్యాంక్ చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక ద ృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్స్, ఎపియస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధా రాణి, ఇన్సూరెన్స్ న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, బ్యాంకుల లీడ్ డివిజనల్ మేనేజర్ రామచంద్ర రావు, బ్యాంక్ మేనేజర్స్, చిట్ ఫండ్ అధికారులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు

## సమన్వయంతోనే విద్యాభివృద్ధి సాధ్యం

### - ఇలగనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బుట్టా సుబ్రమణ్యం నాయుడు






**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 6 :** పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించినప్పుడే విద్యాభివ ృద్ధి సాధ్యమవుతుందని ఇలగనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. శుక్రవారం తొట్టంబేడు మండలంలోని ఇలగనూరు ప్రైమరీ పాఠశాల నందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అయన మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని,క్రమశిక్షణతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, తద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇలగనూరు పంచాయతీ బూత్ కన్వీన ర్ సుబ్రమణ్యం యాదవ్ పాఠశాల హెడమాస్టర్ సురేష్ బాబు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 6 :** తొట్టంబేడు మండలం లో ఇలగనూరు పంచాయతీ,గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో గురవయ్య నాయుడు జ్ఞాపకార్థంగా గత 20 సంవత్సరాలుగా వర్షాలకు 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈరోజు అన్ని రకాల నిత్యాసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట గురవయ్య నాయుడు అప్పటి మాజీ మంత్రి,దివంగత నేత బొజ్జల గోపాలక ృషా?రెడ్డి తో చర్చించి కొణతనేరి పంచాయితీలోని ఎగువ మరియు దిగువ కొనతనేరి చెరువుల్లో గిరిజనులు చేపలు పట్టుకునే విధంగా అప్పటి కలెక్టర్ దగ్గర జిఓ పాస్ చేయించి, ఈనాటి వరకు కూడా పూర్తి హక్కులు కల్పించారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి మురళి నాయుడు, వట్టి కుండల మునిరత్నం నాయుడు,లెక్కల రవి నాయుడు,ముని కుమార్, కురుగొండ బుజ్జి నాయుడు, పెయ్యిలు కస్తూరయ్య తదితర నాయకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలను మంజూరు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం

### – పరిశ్రమల జేఏసీ అసోసియేషన్ డిమాండ్




**కడప పెన్ పవర్ డిసెంబర్ 6 :** శనివారం కడప నగరంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతిని పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ పరిశ్రమల జేఏసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆర్,యన్ రాజా,గరుడద్రి,రామూర్తి నాయక్, గోపాల్, భాస్కర్, గురప్ప వారు మాట్లాడుతూ ఇంటికి ఒక ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలను చేస్తామని నాటి ప్రభుత్వాల నుంచి నేటి ప్రభుత్వాలు వరకు నాయకులు చెప్తూనే ఉన్నారు కానీ ఎక్కడ కూడా ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేసింది లేదు గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 2021లో సబ్సిడీలు మంజూరు చేయడం జరిగింది ఆ తర్వాత 2021 నుంచి 2025 వరకు వాటి ఊసే ఎక్కడ లేదు అని వారు పేర్కొన్నారు, ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత మొన్న దీపావళి కానుక సందర్భంగా ఎస్సీ ఎస్టీలకు దీపావళి కానుకగా సబ్సిడీలు మంజూరు చేస్తున్నాము అని చెప్పిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అతి కొద్ది మందికి మాత్రమే 20% 30% 40% రూపంలో విడుదల చేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులను ఒకటే అడుగుతున్నాం మేము అయ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మా ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాల అమౌంట్ మొత్తం 850, కోట్లు విడుదల చేయాల్సిన మీరు మాకు రిలీజ్ చేసింది 250, కోట్లు మాత్రమే మాకు విడుదల చేశారు చేసిన దాంట్లో కొంతమందికి పర్సంటేజీల రూపంలో వేశారు ఈ పర్సంటేజ్ ల రూపంలో వచ్చిన అమౌంట్ తో మేము పారిశ్రామిక వేతలు గా అవ్వగలమా . ఇది ఇలా ఉంటే మరి కొంతమందికి రాని వారి పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది ప్రభుత్వాలు నమ్మి పాలకుల మాటలు నమ్మి అప్పు సప్పు తెచ్చుకొని ఉన్న బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని ఉన్న ఆస్తులను కూడా అమ్ముకొని ఈరోజు మేము వెహికల్స్ వివిధ సంస్థలం రూపంలో తెచ్చి పెట్టుకున్నాము తెచ్చి పెట్టుకున్నప్పటినుంచి మా బతుకు భారం అయింది ఇటు బ్యాంకులలో ఈ అమ్మాయిలు చెల్లించలేక అటు బయట తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అటు ఆర్టిసి లో బస్సు లు నడపలేక పోతున్నాము అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే ఈ మధ్యకాలంలో మీరు ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకము ద్వారా మీకేమన్నా పేరు వచ్చిందేమో కానీ ప్రభుత్వానికి మా బ్రతుకు ఎంత దారుణం అయిపోతా ఉందంటే అంత దారుణం అయిపోతా ఉంది వారానికి ఒక టైరు రెండు రోజులకు ఒక రిపేరు చేయించలేక టైర్లు వేపియ్యలేక బస్సులు నడపలేని పరిస్థితి మాకు ఏర్పడతా ఉంది బస్సు ఆపితే ఆర్టీసీలో ఫైను ఈఎంఐ కట్టకుంటే బ్యాంకులో మా వెహికల్స్ ఎత్తుకుపోయే పరిస్థితి మాకు ఏర్పడతా ఉంది మేము మేము గొంతేక కోరికలు అడగట్లేదు రాజ్యాంగబద్ధంగా ఏదైతే మాకు రావాలనో మా సబ్సిడీ రుణాల ను మేము అడుగుతున్నాం తప్ప ఇంకా ఏమి అడగట్లేదు రాష్ట్ర రాజధాని లోని మీ హెడ్ ఆఫీస్ దగ్గర మా అక్క చెల్లెమ్మలు ఈరోజు తమా బిడ్డలతో వచ్చి మిమ్మల్ని మొరపెట్టుకుంటున్నారు మా బతుకు భారం అయిపోయింది మా చావు బ్రతుకుల మధ్యలో మేము పోరాడుతున్నాం మమ్మల్ని ఆదుకోవాలని చెప్పేసి మేము అడుగుతున్నాం తప్ప ఇంకా వేరే ఏ ఉద్దేశం లేదని కూడా మీకు తెలియజేస్తున్నాం ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు విద్యాశాఖ మంత్రివర్యులు, నారా చంద్రబాబునాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, నారా లోకేష్ గారు%ఎ% మా బాధను మా ఆవేదనను అర్థం చేసుకొని మా బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా మా సబ్సిడీ రుణాలను మోతాదులో రిలీజ్ చేయాలని మిమ్మల్ని అర్జిస్తున్నాం లేనియెడల ఉద్యమానికి తెరలేపుతామని వారు ఆవేదనతో వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్న, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామాంజి ఇమాన్యుల్,సిపిఐ మునేయ్య,సిపిఐ మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు భాగ్యలక్ష్మి, అంకన్న, ఓబులేసు, మహేష్ మరియు, జేఏసీ నాయకులు దానం, గంగాధర్,కుమార్, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనంతపురం, పెన్ పవర్ డిసెంబర్ 06 :** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్&మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్&ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.



సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్&ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలి

**– జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా**





**నంద్యాల,పెన్ పవర్ డిసెంబర్ 6 :** జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కమిటీ సభ్యులను సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ నూతన సమావేశం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ (కేసీ కెనాల్ కాంపౌండ్) లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్లను, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మంది విద్యార్థులను రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చి రెడ్ క్రాస్ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని సిద్ధం చేయాలని, వైద్యుల సహకారంతో చెంచు గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాలను విస్తృతంగా పెంచాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, పేరు సోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన

# 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి

**– జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**



**కర్నూలు, పెన్ పవర్ డిసెంబర్ 06 :** ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన 14 వేల ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్ పురోగతిపై నియాజకవర్గ స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, కానీ ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాల పురోగతి నిరాశాజనకంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఎట్టి పరిస్థితులలోనూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పిఎంఎవై-2.0 గ్రామీణ్ సర్వేలో భాగంగా మొత్తం 30,980 గృహాలను సర్వే చేయడం పూర్తయిందని, సంబంధిత గృహాలకు అర్హత పరిశీలన ప్రక్రియ పనులను చేయడంలో తుగ్గలి మండలం వారు బాగా చేశారన్నారు.. మిగిలిన మండలాలు కూడా అర్హత పరిశీలన ప్రక్రియ పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆప్షన్-3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో గుర్తించిన లోపాలను ఈ నెల 20వ తేదీలోపు సంబంధిత ఏజెన్సీలు సరిచేయాలని, గడువు దాటితే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు ప్రారంభిస్తామనే విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్ లకు తెలియచేయాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐహెచ్చెచ్ఎల్ శాంక్షన్ అయిన వాటిలో కల్లూరు మండలం 67 శాతం పనులను బాగా పూర్తి చేశారన్నారు.. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి దశల వారీగా డబ్బులు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు చెప్పడం ద్వారా ఐహెచ్చెచ్ఎల్ పనులలో పురోగతి వస్తుందని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పిడి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### సంచార్ సాథి యాప్ వివాదం

# ప్రభుత్వం ఆదేశాన్ని ఎందుకు వెనక్కి తీసుకుంది?

**– డా. ముచ్చుకోట. సురేష్ బాబు**



**అనంతపురం పెన్ పవర్ డిసెంబర్ 6 :** కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథి అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం బుధవారం వెనక్కి వెళ్లింది. గోప్యతా భయం, ప్రభుత్వ నిఘా ఆందోళన, ప్రతిపక్ష వ్యతిరేకత టెక్ కంపెనీల అసంతృప్తిని ఎదుర్కొన్న తర్వాత ఈ అరుదైన విధాన మార్పు చోటుచేసుకుంది. సంచార్ సాథి యాప్ ఏమి చేస్తుంది అని స్మార్ట్ ఫోన్ వినియోగదారులు తెలుసుకోవాల్సిన విషయం. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన సంచార్ సాథి, ప్రజల కోసం రూపొందించిన టెలికాం సెక్యూరిటీ యాప్‌గా ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లు పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు ఐయంఈఐ ఆధారంగా ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు. తమ పేరుతో ఎన్ని మొబైల్ కనెక్షన్లు నమోదయ్యాయి తెలుసుకోవచ్చు, మోసపూరిత నంబర్లను గుర్తించి రద్దు చేయవచ్చు, అనుమానాస్పద కాల్స్‌ను రిపోర్ట్ చేయవచ్చు, అలాగే వాడిన ఫోన్లు కొనుగోలు చేసే ముందు అవి నిజమైనవేనా అని ధృవీకరించవచ్చు. ఇప్పటి వరకు ఈ యాప్ 1.4 కోట్ల సార్లు డౌన్‌లోడ్ చేయబడిందని, 42 లక్షలకుపైగా దొంగిలించబడిన ఫోన్లను బ్లాక్ చేయడంలో మరియు 3 కోట్లకు పైగా మోసపూరిత మొబైల్ కనెక్షన్లు నిలిపివేయడంలో సహాయపడిందని ప్రభుత్వం చెబుతోంది. నవంబర్ 28న జారీ చేసిన ఆదేశం ప్రకారం ఆపిల్, శాంసంగ్, షియోమీ వంటి కంపెనీలు భారత్‌లో అమ్మే ప్రతి కొత్త ఫోనులో ఈ యాప్‌ను తప్పనిసరిగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలి. ఈ యాప్ మొదటిసారిగా ఫోన్ ఆన్ చేసేటప్పుడు కనిపించాలి, పనిచేయాలి, మరియు వినియోగదారులు దీన్ని తొలగించు లేనట్లుగా ఉండాలని ఆదేశించింది. ఇప్పటికే తయారైన ఫోన్లకూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ల ద్వారా యాప్‌ను చేరవేయాలని సూచించారు. ఐయంఈఐ టాంపరింగ్ పెరుగుతుండటంతో నేరస్థుల గుర్తింపు కష్టమవుతుందని ప్రభుత్వం ఈ నిర?యాన్ని సమర్థించింది ఈ ఆదేశాలు వివాదాస్పదంగా తయారయ్యాయి. ఈ ఆదేశం బహిర్గతం కావడంతో గోప్యతా నిపుణులు, సివిల్ సొసైటీ సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వం తొలగించలేని యాప్‌ను తప్పనిసరిగా పెట్టడం రాజ్యాంగానికి విరుద్ధం అని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. ఐటీ నిపుణులు ఇది నిఘాకు మార్గం సుగమం చేస్తుందని హెచ్చరించారు. ఆపిల్ గోప్యతా సమస్యల కారణంగా ఈ ఆదేశానికి అనుగుణంగా వ్యవహరించబోమని సంకేతాలు ఇచ్చింది. ఇదే సమయంలో కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త పరిమితుల కారణంగా ప్రభుత్వం మరింత విమర్శలను ఎదుర్కొంటోంది. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వంటి సంస్థలు ఈ ఆదేశాన్ని పారదర్శకత లేని, అధిక జోక్యంతో కూడిన చర్యగా పేర్కొన్నాయి. ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పార్లమెంటులో మాట్లాడుతూ "స్నూపింగ్ అసాధ్యం, ఎప్పటికీ జరగదు" అని అన్నారు. యాప్ ప్రజలను సైబర్ మోసాల నుంచి రక్షించడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాన్ని పునర్ విమర్శించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు. బుధవారం సాయంత్రానికి డిఓటి ఆదేశాన్ని అధికారికంగా వెనక్కి తీసుకుంది. ఇదే సమయంలో భారత నియంత్రణ వ్యవస్థలో అనిశ్చితి పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది ల్యాప్‌టాప్ దిగుమతుల లైసెన్సింగ్ విధానాన్ని పరిశ్రమ వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం ఉపసంహరించుకోవడం తరువాత ఇది రెండవ ప్రధాన అంశం వెనక్కి వెళ్లడం. ప్రభావంపై సరైన విశ్లేషణ లేకుండా ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరమని నిపుణులు చెబుతున్నారు. ప్రీ-ఇన్‌స్టాలేషన్ ఆదేశం ఉపసంహరించుకున్నప్పటికీ, కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద డిఓటి అధికారాల పరిమితి, ఏఐ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ పాత్ర, మరియు భద్రత-గోప్యత మధ్య సమతుల్యత వంటి సమస్యలపై చర్చ కొనసాగుతోంది. సంచార్ సాథి వివాదం, పౌరుల ఫోన్లలో తప్పనిసరి ప్రభుత్వ యాప్‌లపై ప్రజల ప్రతిఘటనకు ఒక ముఖ్య ఉదాహరణగా నిలిచింది. ఈ వివాదం ఇక్కడితో ముగిసిందా అన్న ఆలోచన వినియోగదారులను ఇంకా సంకోచ స్థితిని ఎదుర్కుంటున్నారు.

### బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్

# స్ఫూర్తి కొనసాగించాలి

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు, పెన్ పవర్ డిసెంబర్ 6 :** భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులన్నీ కూడా సరి సమానము చేసిన ఓకే ఒక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక దర్గా కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి 69వ వర్ధంతి సందరరేగా జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, నగర మేయర్ ఆముద, చూ డా చైర్మన్ కటారి హేమలత, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో రాంజీ సక్వ ల్ బీమా భాయ్ అనే దంపతులకు 14 సంతానంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించాడు.1956 డిసెంబర్ 6న తుది శ్వాస విడిచారు. భారతదేశ ఎల్లకాలము స్వేఛ్ఛ సమానత్వంతో సోదర బావ ప్రజాస్వామ్య గణతంత్ర భావాలతో విరా జిల్లెల్ల కలలుగని వాటిని భారత రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ గ్రామాలను అభివృద్ధి చేయడానికి సుమారు 13 కోట్ల రూపాయల జడ్పీ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు వెనకబడి కులాలను అభివృద్ధి చేయడానికి అంబేద్కర్ ప్రత్యేక కృషి జరిపినాడని పేర్కొన్నారు, అంగన్వాడి, సోలార్ విద్యుత్తు, త్రాగునీటి పైపులను నిర్మాణాలు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పనులు, చేతి బోర్లు మరమ్మత్తు పనులు, స్మశాన వాటిక అభివృద్ధి కొరకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 6 :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, తిరుపతి రీజియన్ ,పల్లం శాఖ నందు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. 100 మంది ఖాతా దారులకు కంటి పరీక్ష జరిపి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, దోరైవేలు, యామిని, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పల్లం బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తిరుపతి రీజినల్ మేనేజర్ శ్రీ ప్రకాష్ రత్న బాబు చొరవ తో తిరుపతి లో ఉన్న 49 శాఖలలో ఐ క్యాంప్ నిర్వహించటం ఖాతాదారులుకు బాగా ఉపయోగపడుతుంది అని వారు హర్షం వ్యక్తం చేశారు.




### పాడి రైతులకు గోకుల

# షెడ్ల నిర్మాణం పనులు : జడ్పీ చైర్మన్



**చిత్తూరు పెన్ పవర్ డిసెంబర్ 6 :** చిత్తూరు జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎస్సీ ,ఎస్టీ కాలనీలో అభివృద్ధి చేయడానికి ఒక్కొక్క కాలనీకి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాము జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేయడానికి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుంది.


జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

తిరుపతి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ కచ్చితంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది

తిరుపతి డిఆర్ఓ నరసింహులు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేయడానికి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుందిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జెడ్పి కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, తిరుపతి డిఆర్ఓ, నరసింహులు జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సంయుక్తంగా కలిసి కృషి చేయాలి అని పేర్కొన్నారు. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల అర్హత కలిగిన పాడి రైతులకు గోకుల షెడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుంది జడ్పీ చైర్మన్ తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, సంబంధిత పి ఆర్ ఇంజనీర్లు, ఆర్ అండ్ బి ఇంజనీర్, హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సమీక్ష సమావేశంలో నిర?యాలు తీసుకోవడం జరిగిందని చైర్మన్ వెల్లడించారు. సర్వ సభ సమావేశంలో సంబంధించిన వివిధ అంశాలపై సమస్యలు సభ దృష్టికి తీసుకొని సభ్యులు తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా పల్లె పండుగ సందరరేగా పాడి పరిశ్రమ సంబంధించిన రైతులకు పశువుల గోకుల షెడ్ లో నిర్మాణం పనులు 2342 పనులు మంజూరు చేయడం జరిగిందని,620 నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందని వివిధ దశలో 1182 నిర్మాణం పనులు జరుగుతున్నాయని వివరించారు. అర్హత కలిగిన పాడి రైతుకు మీ మండలాలలో ఎవరైనా ఉంటే దరఖాస్తులు సమర్పించుకోవచ్చునని పేర్కొన్నారు, అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా అందజేయడానికి చర్యలు చేపడుతున్నాము, నాడు నేడు పనులకు వివిధ పాఠశాలలో అభివృద్ధి కొరకు విధులు మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం జరిగింది. ఉద్యాన శాఖ ద్వారా పంటల సాగు విస్తీర?ం పెంచడానికి 40 శాతం రాయితీ అందజేస్తున్నామని మామిడికాయల నాణ్యత పెంచడానికి కవర్లను అందిస్తున్నామని, ఇప్పటికే చిత్తూరు జిల్లాకి 4 కోట్ల 50 లక్షల కవర్లు చిత్తూరులో అందించడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లాలో 35 మండలాల్లో 66941 మందికి వితంతు పెన్షన్లు అందజేయడం జరుగుతుందని కొత్త వాటికి ఇంకా పర్మిషన్ రాలేదని తెలిపారు. అనుమతులు మంజూరు కాగానే కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో 72,763 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని వీటి విలువ 1349.88 కోట్లు మంజూరు చేశారని, ఇప్పటివరకు 53,382 ఇల్లు పూర్తయినదని, 69,376 ఇల్లు వివిధ దశలో నిర్మాణం జరుగుచున్నదని, ఎస్ సి, ఎస్ టి కాలనీలలో విద్యుత్ మౌలిక వసతుల కొరకు శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాక్టీరియల్ ఇనొక్షన్ కలిగిన చిగ్గర్ మైట్ అనే కీటకం మనుషులను కుట్టడం వలన దాని లాలాజలంలో ఉండే ఒరియెంటియా టిసుట్సుగముషి అనే బ్యాక్టీరియా మనుషుల శరీరంలోనికి ప్రవేశించి ఇనొక్షన్ కు కారణమవుతుందన్నారు. ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికావద్దని అన్నారు. స్క్రబ్ టైఫస్ ఒరియెంటియా టిసుట్సుగముషి అనే బ్యాక్టీరియా కారణంగా వస్తుందని, పొదలు, గడ్డి, పొలాలు, అడవి ప్రాంతాల్లో ఉండే చిగ్గర్లు (మైట్స్ లార్వా) మన శరీరాన్ని కుడితే ఈ వ్యాధి సోకుతుందన్నారు. వ్యవసాయ పనులు, అడవి ప్రాంతాల్లో తిరగటం, పశువుల పాకల్లో ఎక్కువగా ఉండటం వలన ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ఎక్కువ జ్వరం, తీవ్ర తలనొప్పి, శరీర బలహీనత, వాంతులు, వంటి లక్షణాలతో పాటు కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ కనిపించవచ్చున్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు, అన్ని , బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ వశత గృహాలలో ఉన్న విద్యార్థులకు వైద్య సిబ్బంది వారానికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో సందర్శించి పిల్లల వైద్య పరీక్షలు నిర్వహించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జడ్పీ సీఈఓ మాట్లాడుతూ నగిరి, కార్వేటినగరం, పాలసముద్రం, జీడి నెల్లూరు అభివృద్ధి పనులకు నిధులు పుష్కలంగా ఉన్నాయని సుమారు మండలంలో ఒక కోటి రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని అభివృద్ధి పనులకు త్వరలో క్షేత్రస్థాయిలో నా పర్యటనలో పనులకు ఆమోదం తెలపడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో, ఎర్ర వారి పాలెం జడ్పిటిసి సభ్యుడు కరుణాకర్ రెడ్డి , బైరెడ్డిపల్లి కేశవులు, అన్నమయ్య జిల్లాకు సంబంధించిన బి కొత్తకోట రామచంద్రయ్య జడ్పిటిసి, %దీ.చీ% కండ్రిగ %శూ% ప్రతిమ, జడ్పిటిసి మెంబర్, పి సోమశేఖర్ బంగారుపాలెం జడ్పిటిసి మెంబర్, ఏం బాబు చిత్తూర్ జడ్పిటిసి మెంబర్, పి ఉదయ్ కుమార్ జడ్పిటిసి మెంబర్ మదనపల్లి, రామకుప్పం జడ్పిటిసి నితిన్ రెడ్డి , బంగారుపాలెం ఎంపీపీ అమరావతి, నగిరి ఎంపీపీ, పాలసముద్రం ఎంపీపీ, పెద్దపంజాణి, ఎంపీపీ సభ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకువచ్చారు. సుమారు 255 మంది సభ్యులు హాజరయ్యారు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధం, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, శ్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే బాల్య వివాహాలకు అడ్డుకట్ట – కర్లపాటి




**విజయవాడ పెన్ పవర్ డిసెంబర్ 6 :** గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో కృషి చేస్తే బాల్యవివాహాలు అరికట్టవచ్చని ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం సిడిపిఓ కార్యాలయంలో జరిగిన బేటి బచావో బేటి పడావో బాలల చట్టాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థాయిలో వివిధ శాఖల అధికారుల సమిష్టి కృషి బాలికల భవిష్యత్తుకు పునాది అవుతుందన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో బాలికలకు అమలు చేస్తున్న వివిధ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కలగజేయాలని ఆయన సూచించారు. ఇటువంటి దురాచారాలను అవగాహనతోనే రూపుమాపాలని సూచించారు. సిడిపిఓ సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏసిడి పిఓ సరళ టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు నజిమున్ డిసిపిఓ రాజేశ్వర్, సోషల్ వర్కర్స్ లతా వసంత, రామకృష్ణ పలు చట్టాలపై అవగాహన కలగజేశారు. కాగా కార్యక్రమంలో పలువురు సూపర్వైజర్లు వివిధ శాఖ అధికారులు ఏఎన్ఎంలు టీచర్స్, ఆర్పీలు, మహిళ స్వశక్తి సంఘ సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## తుడా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేద్దాం

### ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తుడా ఉపాధ్యక్షురాలు ఎన్.మౌర్య




**తిరుపతి, పెన్ పవర్ డిసెంబర్ 6 :** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. తుడా కార్యాలయం లో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, చైర్మన్ తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, ఎం.ఏ. అండ్ యుడి ఓ.ఎస్.డి.వెంకట సుబ్బయ్య, ఆర్.డి. శ్రీనివాసులు పాల్గొని అజెండాలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో శెట్టిపల్లి టౌన్షిప్ ఏర్పాటు చేయనున్న ప్రాంతం చదును, శుభ్రం చేసేందుకు టెండర్ పిలవాలని, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లోని ఏడు గ్రామాలకు గ్యాస్ ఆధారిత స్మశాన వాటిక, కర్మ క్రియల షెడ్డు, మరుగుదొడ్ల ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలపడం జరిగింది. ఉప్పరపల్లి నుండి మహిళా విశ్వవిద్యాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు మరియు మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రేణిగుంట మండలం సూరప్ప కసం వద్ద తుడా పరిధిలో ఏర్పాటు చేసిన పద్మావతినగర్ లే అవుట్ లో మౌలిక వసతుల కల్పనకు ఆమోదం తెలిపారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ.. తుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తుడా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ. తుడా నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో తుడా సెక్రటరి శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, సిపిఓ దేవికుమారి, తదితరులు పాల్గొన్నారు.

### మొద్దు నిద్రలో శ్రీకాళహస్తి మున్సిపాలిటీ

## గుంతల మయమైన పుణ్యక్షేత్రం రోడ్లు



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 6 :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి ఆ పరమేశ్వరుడుకి దగ్గరలో ఉన్న నగరి వీధి, నెహ్రూ వీధి తదితర ప్రధాన వీధులు గత ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కారణంగా గుంతల మయమై రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మున్సిపాలిటీ ఏ మాత్రం చొరవ తీసుకొని కారణంగా ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది గుంతలను పూడిచి శ్రమదానం చేశారు. దీనితో వాహనదారులకి ఇబ్బంది తొలగడంతో సంతోషం వ్యక్తం చేస్తూ మీడియా సిబ్బందిని అభినందించారు. గతంలో మున్సిపాలిటీ వాళ్లకి రోడ్లు గుంతలు పడిన విషయం తెలిసినప్పటికీ పట్టించుకోలేదని వర్షానికి మరింత పెద్దవిగా మారినప్పటికీ ఏమాత్రం శ్రద్ధ తీసుకోపోవడం శోచనీయమని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు హరీష్ రాయల్, చంద్రశేఖర్, రఫీ, మైదిన్, బాలసుబ్రమణ్యం, వెంకటేష్ , పెన్ పవర్ దినపత్రిక హారున్, తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని సిమెంట్ కాంక్రీట్ తో రోడ్లు గుంతలు పూడ్చి శ్రమదానం చేశారు.

### షరతులు లేని ఏపీఎస్ఇ బి సర్వీస్ రూల్స్ అమలు చేయలిసిందే

**- ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్-5 డిమాండ్**



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 6 :** ఎలాంటి షరతులు లేకుండా జేఎల్ఎం గ్రేడ్-2లకు ఏ పి ఎస్ ఈ బి సర్వీసు రూల్స్ అమలు చేయాల్సింది అని రాష్ట్రఅధ్యక్షులు సుధీర్ బాబు, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బొజ్జ హరి కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం శ్రీ కాళహస్తి లో నిర్వహించిన, సమావేశంలో ఈ విధంగా పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుంచి జేఎల్ఎం గ్రేడ్ -2 లకు తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతోంది అని వారన్నారు, విద్యుత్ ఉద్యోగులకు అమలవుతున్న సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా ప్రమోషన్ లలో వివక్షతకి గురి చేస్తూ విద్యుత్ యాజమాన్యం జేఎల్ఎం గ్రేడ్ -2 ల పట్ల మొండిగా వ్యవహరిస్తుంది అని వారు విమర్శించారు.సచివాలయ వ్యవస్థ ద్వారా మాతోపాటు నియమింపబడిన ఇతర శాఖల వారికి వారి మాతృ శాఖల నందు వారి పాత సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రమోషన్లు గత 2 సంవత్సరాల క్రితమే పొందిఉన్నారు. ఉదాహరణకు అగ్రికల్చర్ అసిస్టెంట్ (వ్యవసాయ శాఖ), అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (పశు సంవర్ధక శాఖ). కానీ విద్యుత్ యాజమాన్యం 5 సంవత్సరాలు జేఎల్ఎం గ్రేడ్ -2లుగా పని చేసిన వారిని జేఎల్ఎం లుగా కన్వర్షన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా జేఎల్ఎం నుండి ప్రతి క్యాడర్ ప్రమోషన్లో ఏపీ ఎస్ ఈ బి సర్వీసు రూల్సుకు అదనంగా మరో 2 సంవత్సరాలు ప్రతి ప్రమోషన్‌లో పని చేయాలని ఆదేశించడం అన్యాయమన్నారు. దీనివల్ల జేఎల్ఎం గ్రేడ్-2లకు తీరని నష్టం కలుగుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు జేఎల్ఎం గ్రేడ్ -2 లుగా

కావున మాకు ఎలాంటి షరతులు లేని ఏ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు పూర్తిస్థాయిలో చేయాలి చేయాలని వారు డిమాండ్ చేశారు.

1) ప్రొబెషన్ డిక్లరేషన్ నుండి జేఎల్ఎం గ్రేడ్-2లను జేఎల్ఎం లుగా గుర్తించి ఏ ఎల్ ఎం ప్రమోషన్ కల్పించాలి. 2) ప్రతి క్యాడర్ ప్రమోషన్ కు అదనంగా 2సంవత్సరాలు పనిచేయడాన్ని రద్దుచేసి షరతులు లేని ఏ పి ఎస్ ఈ బి సర్వీసు రూల్స్ అమలు చేయాలి 3) సంస్థలోని ఇతర విభాగాలకు కన్వర్షన్ అవకాశం కల్పించాలి. 4) ఎమర్జెన్సీ పనులు 24 గంటలు చేయాల్సి ఉంటుంది కాబట్టి,పూర్తిగా సచివాలయ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి. పై సమస్యలు అత్యంత త్వరలోనే పరిష్కరించాలని లేనిపక్షంలో 5 అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రూపొందించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

### చంద్రబాబు ప్రభుత్వానికి

## భూదాహం అనే మాయ రోగం పట్టుకుంది : డాక్టర్ తులసి రెడ్డి



**విజయవాడ పెన్ పవర్ డిసెంబర్ 6 :** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి భూదాహం అనే మాయ రోగం పట్టుకుందని ,చంద్రబాబు ముఖ్యమంత్రిగా కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ప్రవర్తిస్తున్నాడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలో ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన రాజధాని అమరావతి కోసం రెండో విడత భూ సమీకరణ కోసం డిసెంబర్ రెండో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252 కు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కేవలం 28 ఎకరాలలో నిర్మించబడిందని, సచివాలయం, రాజభవన్ ,అసెంబ్లీ, హైకోర్టు అన్నీ కలిపి కూడా 300 ఎకరాలకు మించి విస్తీర్ణం ఉండదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్లో 2015 లోనే 29 గ్రామాల పరిధిలో 29వేల 422 మంది రైతుల వద్ద నుండి 34 వేల ఎనిమిది వందల ఇరవై మూడు ఎకరాలు భూ సమీకరణ చేయబడిందని ,దీనికి తోడు 18,925ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని మొత్తం 53 వేల 748 ఎకరాలు తొలివిడతలోనే రాజధాని కోసం భూ సమీకరణ చేయబడిందన్నారు. తెలంగాణ సచివాలయం కేవలం రెండు సంవత్సరాలలో, భారత పార్లమెంటు భవనం కేవలం మూడు సంవత్సరాల్లో నిర్మించబడిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్లో గత పది సంవత్సరాలుగా రాజధాని నిర్మాణపు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి కోసం రెండవ విడత భూ సమీకరణ కోసం 20వేల 494 ఎకరాలు సమీకరించేటందుకు డిసెంబర్ రెండో తారీఖున జీవో ఎంఎస్ నెంబర్ 252 కూటమి ప్రభుత్వం జారీ చేయడం సోచనియమన్నారు. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది కూటమి ప్రభుత్వ వైఖరి అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. తొలివిడతలో భూ సమీకరణ కింద భూములు ఇచ్చిన రైతుల సమస్యలే ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో రెండో విడత భూసమీకరణ అవసరమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో శాశ్వత సచివాలయ భవనాన్ని కేవలము రూ 616 కోట్లతో నిర్మించగా ఆంధ్రప్రదేశ్లో తాత్కాలిక సచివాలయాన్ని రూ1151 కోట్లతో శాశ్వత సచివాలయాన్ని రూ4689 కోట్లతో నిర్మించడంలో మతలబు ఏమిటని తులసిరెడ్డి ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము గ్రాంట్ రూపంలో ఆర్థిక సహాయం చేయాలి. డబుల్ ఇంజన్ సర్కార్ అని గొప్పగా చెప్పుకునే కూటమి ప్రభుత్వం కేంద్రం నుండి గ్రాంట్ రూపంలో రాజధాని నిర్మాణం కోసం నిధులు తెప్పించకుండా 63500 కోట్ల రూపాయలు అప్పు చేయడం సమంజసమా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. జీవో ఎంఎస్ నెంబర్ 252ను ఉపసంహరించుకోవాలని , తొలివిడతలో భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతుల సమస్యలను పరిష్కరించాలని ,కేంద్ర ప్రభుత్వంతో పోరాడి చట్ట ప్రకారంగా రాజధాని నిర్మాణం కోసం గ్రాంట్ రూపంలో నిధులు చెప్పించాలని, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయవద్దని, అభివృద్ధి కేంద్రీకరణ ద్వారా రాష్ట్ర విభజనకు బీజాలు వేయవద్దని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం నాయకులు బాబురావు, సిపిఐ నాయకురాలు అక్కినేని వనజ, తిరుపతిరావు, రామచంద్రయ్య ,సుంకర పద్మశ్రీ ,కుర్ర వసుంధర ,వేదవతి, ప్రజాసంఘాల నాయకులు, అమరావతి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఫిజియోథెరపీ కాలేజీ వార్షికోత్సవం




**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 6 :** కావలిలోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్-కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో తొలి ఫిజియోథెరపీ స్నాతకోత్సవం మరియు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థినీ-విద్యార్థులు, పూర్ణకుంభంతో హారతులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఆర్డీఓ కలిసి జాతీయ గీతాన్ని ప్రారంభించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా తొలి బ్యాచ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలిలో ఫిజియోథెరపీ కళాశాల స్థాపించి తొలి స్నాతకోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను ఈ స్థాయికి తీసుకొచ్చిన యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు అభినందనలు, కావలిలో అత్యుత్తమ ఫిజియోథెరపీ విద్య అందిస్తున్నారు. ఫిజియోథెరపీ సేవలకు ప్రస్తుత కాలంలో విపరీతమైన అవసరం ఉంది అని అభినందనలు తెలిపారు. కావలి లాంటి ప్రాంతంలో మొదటి వృత్తి విద్యా సంస్థను ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులను క్లినికల్ శిక్షణలో దగ్గరగా గమనించాను అని వారికి ఉన్న నైపుణ్యం కళాశాల యాజమాన్యం, డాక్టర్ మాధవరెడ్డి నేతృత్వం, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం," అని అన్నారు. "2001లోనే కావలిలో ఫిజియోథెరపీ వైద్యాన్ని పరిచయం చేసి, వైద్య విద్యను ప్రజలకు చేరువ చేశారు. ఇది ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుల అహంకారానికి ప్రతిరూపం జగన్ రెడ్డి

**– బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ**



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 6 :** తన జీవితమంతా స్వార్థం, మోసం, కుట్ర, దోపిడీ వంటి అనైతిక చర్యలకు అంకితం చేసి, యస్సీ, యస్టీ, బిసి మరియు మైనారిటీ వర్గాలను అసహ్యించుకుంటూ, కనీసం మనుషులుగా కూడా చూడటానికి ఇష్టపడని అత్యంత క్రూరమైన కుల అహంకారానికి ప్రతి రూపమే జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న బిసి వర్గాల పట్ల తీవ్రమైన హేయ్యభావాన్ని నరనరాన జీరి?ంచుకొని విద్వేషంతో రగిలిపోతున్న జగన్ రెడ్డి... నిన్నటి రోజు బిసి వర్గాలకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష?య్య, డిఐజి గోపీనాథ్ జెట్టి వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి 2014-19 లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశించి నంద్యాల పట్టణంలో అత్యంత కిరాతకంగా చంపే యాలని విమర్శించినప్పుడే జగన్ మీద కఠిన చర్యలు తీసుకొని ఉంటే, ఇప్పుడు ఇలా ప్రవర్తించే వాడు కాదని తెలిపారు.వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అక్రమాలపై ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఒకవైపు, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోవైపు విచారణ చేయిస్తూ, వైసిపి దొంగలను పట్టుకుంటుంటే... జగన్ రెడ్డి భుజాలు తడుముకుంటున్నాడని ఆరోపించారు. గత ముఖ్యమంత్రులు ఎవ్వరూ ప్రవర్తించని విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష'ను తీవ్రంగా దెబ్బతీయాలని ప్రయత్నించాడని ఆరోపించారు.

## నృత్య శిఖామణి అవార్డులు పొందటం అభినందనీయం

**– మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్.**



**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 6 :** సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులు నెల్లూరు పట్టణం నరుకూరులో సాంప్రదాయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువు జి ఆనంద్ అట్టహాసంగా నిర్వహించిన నృత్యోత్సవం 2 లో పాల్గొని నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు జి.ఖ్యాతి, మోక్తిక సాయిశ్రీ, సుగాత్రిక సాయిశ్రీ, హన్విక, రుత్విక, తణన్య, రిషిక, నిహాన్వి, ఉజ్వల, వైష?వి,మహితల పేర్లు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో నమోదు కావడంతో పాటు నృత్య శిఖామణి అవార్డులను, జ్ఞాపికలను పొందారు. అదేవిధంగా సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు లిఖిత పేరు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో నమోదు కావడంతో పాటు నాట్యాలంకార శిరోభూషన్ అవార్డును పొందరు. ఈ సందర్భంగా నేడు సంయుక్త నృత్య కళా నిలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మరియు సంయుక్త సేవా సంస్థ సభ్యులు డాక్టర్ వివి సుబ్బారావు, డాక్టర్ సి హెచ్ రవికాంత్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం అజిత్ బాబు, విశ్రాంత లెక్షరర్ ఎం వి ఎన్ ప్రసాద రావు, విశ్రాంత బి సి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాధర్ బాషా, ఉపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, పామూరు రాజ.నాట్యగురువు లిఖిత గంగపట్నం, సురేంద్ర పాల్గొని విద్యార్థులకు మెమెంటోలు, నృత్య శిఖామణి అవార్డులను, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సులను అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కావలి పట్టణంలోని సంయుక్త నృత్య కళా నిలయం నుంచి 11 మంది చిన్నారులు నరుకూరులో జరిగిన కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో వారి పేర్లు నమోదు చేసుకోవడమే కాకుండా నృత్య శిఖామణి అవార్డులను పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డులు పొందిన చిన్నారులలో వారి కుమార్తె కూడా ఉండటం ఆనందంగా ఉందని తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు ఇటువంటి కళలను నేర్పించడం ద్వారా వారిలో ధైర్యాన్ని పెంపొందించగలం అని తెలిపారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్న నాట్య గురువు లిఖితను, విద్యార్థులు ఈ కళలను నేర్పిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.అలాగే అవార్డులు, రికార్డ్సులను పొందిన చిన్నారులు రాబోయే రోజుల్లో మరెన్నో అవార్డులను పొందాలని,కావలి పట్టణానికి, గురువుకి, తల్లిదండ్రులకు మరింత పేరు తీసుకురావాలని తెలిపారు. చిన్నారులందరికీ ఆశీస్సులు అందజేశారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక నాయకులతో కలిసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందని కొనియాడారు. ఆ మహనీయుల పుణ్యఫలమే నేడు దళిత వర్గాల వారు చట్టసభల్లో అడుగుపెట్టగలుగుతున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు,నామినేటెడ్ పదవులు ఉద్యోగాల్లో రాణిస్తున్నారు అంటే నాడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు ఇచ్చిన అక్కని తెలియజేశారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జివిఆర్ నాయుడు, చిల్లకూరు పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మైలారి రాజశేఖర్, అవధానం సుధీర్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కరీంబాయి చెంచయ్య, మల్లికార్జున్ రెడ్డి,పోట్లపూడి రాజేష్, జువ్వలపాటి మస్తాన్,వినుకొండ ధనుంజయ, నిత్య కృష్ణారెడ్డి,అరిగొండ జయరామ్, డి రవీంద్ర,ఆబోతుల బాబు, గుంటూరు లక్ష్మయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం




**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 6 :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాలకు చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన సిరిపురంలో నిర్వహించిన ఏడు రోజుల స్పెషల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం. సుశీల పర్యవేక్షణలో, పీజీ మరియు ఫార్మసీ విద్యార్థులు/వాలంటీర్లు నవంబర్ 29, 2025 నుండి డిసెంబర్ 5, 2025 వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. మొదటి రోజు, గ్రామంలోని సచివాలయ సిబ్బందితో కలిసి కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా వాలంటీర్లు గ్రామస్తులకు అంటువ్యాధుల నివారణ, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత, అలాగే ప్లాస్టిక్ నివారణ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రామంలోని వీధులు మరియు బహిరంగ ప్రదేశాలలో పెద్ద ఎత్తున శ్రమదానం చేశారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, ముళ్ల కంపలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం, పచ్చదనం పెంచే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత, ఆహారం విలువలు మరియు పరిశుభ్రత పాటించడం గురించి వివరించి వారిలో చైతన్యం నింపారు. శిబిరం చివరి రోజు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జాలరావు అధ్యక్షత వహించారు. ఆయన విద్యార్థులు గ్రామానికి అందించిన సేవలను అభినందించారు. అనంతరం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వారి కృషికి గుర్తింపుగా ధృవపత్రాలను (సర్టిఫికెట్లను) అందజేశారు.

### మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు






**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 6 :** మిషన్ డైరెక్టర్ మెప్మా వారి ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్ నగర్, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ మరియు ఈ-వైద్య ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 30 సంవత్సరముల వయస్సు పైబడిన మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా చాలా మంచి కార్యక్రమం జరుగుతుంది దీనిని 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఋతుస్రావం ముఖద్వారా కేన్సర్, థైరాయిడ్, విటమిన్ లోపం, గుండె సంబంధిత, కొలెస్ట్రాల్, కిడ్నీ సంబంధిత, మానసిక కౌన్సింగ్, షుగర్ వంటి 16 రకాల పరీక్షలు ఈరోజు కావలి పట్టణం లో రెండు చోట్ల నిర్వహిస్తున్నారు. ఎన్ సి డి స్క్రీనింగ్ చేయడం జరిగినది అన్నారు. దీనిలో స్థానిక ఏఎన్ఎం, ఆశ, వర్కర్లతో మన ఆర్ పి ,హెచ్ ఆర్ పి, లు సమన్వయము చేసుకుని మన ఎస్ హెచ్ జి సభ్యులు అందరూ ఈ స్క్రీనింగ్ చేయించుకునేలా తగు చర్యలు తీసుకోవడం జరిగినది అన్నారు. మెప్మా ఆర్.పి హెచ్ఆర్పి లు మరియు ఏఎన్ఎం, ఆశ, వర్కర్లు ఇంటింటికి వెళ్ళి మహిళలను తీసుకొనిరావడం జరిగినది అని ఆయుష్మాన్ భారత్ కార్డు వల్ల ప్రైవేటు మరియు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు పొందడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఒక్కో క్యాంప్ కి 500 చొప్పున 1000 మంది వరకు పరీక్షలు చేసుకునేదానికి అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది అని చెప్పారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, బి. లీలా రాణి క్యాంప్ లను సందర్శించి రోగులతో మాట్లాడి వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. పొదుపు సంఘసభ్యులు అందరూ మంచి ఆరోగ్యం కలిగి ఉండాలి అనే సదుద్దేశం తో ఈ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని ముఖ్యంగా మహిళలు వారి వారి పనులలో పడి ఆరోగ్యం సరిగా చూసుకోరు ఇక్కడ పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్ సంబంధిత కారకాలు ఏమైనా ఉన్నాయా తెలుసుకోవచ్చు అన్నారు. ఈ పరీక్షలలో సమస్యలు ఉంటే ఏడాది పాటు ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ ఉంటారు థైరాయిడ్ ,క్యాన్సర్ ,విటమిన్ లోపం ,గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి గనుక ముందస్తుగా పరీక్షల ద్వారా తెలుసుకొని ట్రీట్మెంట్ కొరకు నెట్వర్క్ హాస్పిటల్ లలో చూపించుకునే దానికి ఆయుష్మాన్ భారత్ కార్డ్ కూడా ఈ క్యాంప్ లో అందరికి ఇవ్వడం జరుగుతుంది అని అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యధేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్లు పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించే ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డు దారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు..

## శాసించే స్థాయికి ఎదిగేందుకు ప్లాన్

**గుంటూరు, డిసెంబర్ 6, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది.మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి ఖచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి మొదలు పెడితే కానీ అప్పటికి అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు నమ్మకమైన నేతలు, క్యాడర్ మెచ్చిన లీడర్లు దొరకరు. అందుకోసం పవన్ కల్యాణ్ నియోజకవర్గాల వారీగా నివేదికలను తెప్పించుకుని తనకు సమయం దొరికినప్పుడల్లా వాటిని అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే కాకుండా కోస్తా జిల్లాలు, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోనూ పాగా వేయాలని చూస్తున్నారు.అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. అందుకే ముందుగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఇందుకోసం విభేదాలను పరిష్కరించడానికి పదకొండు మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారే విభేదాలను పరిష్కరించుకుని ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వంపై ఏమాత్రం వ్యతిరేకత ఉన్నా అది ప్రధాన పక్షమైన టీడీపీపై పడుతుందని, జనసేనపై తక్కువ ప్రభావం చూపుతుందని ఆయన అంచనా వేస్తున్నట్లుంది. అందుకే ఏ విషయంలోనూ పెద్దగా స్పందించకుండా తన శాఖల విషయంలోనే ఆయన ఎక్కువగా స్పందిస్తున్నారు. మరొకవైపు పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరి 2029 ఎన్నికల నాటికి పవన్ వ్యూహం ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి.

## విశాఖపట్నంలో వీఎంఆర్‌డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డులు

**విశాఖపట్టణం, డిసెంబర్ 6, పెన్ పవర్:** విశాఖపట్నంలో పర్యాటకుల కోసం వీఎంఆర్‌డీఏ ఒక కొత్త ప్లాన్ తీసుకొస్తోంది. 'ఇంటిగ్రేటెడ్ కార్డు' పేరుతో రాబోతున్న ఈ కార్డుతో తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. రోజువారీ సందర్శకులను, స్థానికులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్డును రూపొందిస్తున్నారు. త్వరలోనే అందుబాటులోకి రానున్న ఈ విధానం విశాఖ పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నంలో పర్యాటకులను ఆకట్టుకోవడానికి, ఆదాయాన్ని పెంచడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. వీఎంఆర్‌డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డు పేరుతో పర్యాటకుల కోసం కొత్త ప్లాన్ తీసుకురాబోతోంది. ఈ కార్డుతో నగరంలోని మ్యూజియంలు, పార్కులు వంటి తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సందర్శించవచ్చు. ఒక రోజు నుంచి ఏడాది వరకు కాలపరిమితితో ఈ కార్డులను అందించాలని భావిస్తున్నారు. రోజూ నడకకు వెళ్లేవారు, తరచుగా పార్కులకు వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని వీటిని సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. సభ్యత్వం ఆధారంగా ఉచిత ప్రవేశం కల్పించడంతో పాటు, క్యూఆర్ కోడ్, పాస్ విధానంలో దీన్ని అమలు చేస్తారు. ఈ కార్డు ద్వారా విశాఖ పర్యాటకం గురించి కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు.ఈ ఇంటిగ్రేటెడ్ కార్డుతో విశాఖపట్నంలో పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచాలని వీఎంఆర్‌డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్డును కొనుగోలు చేసినవారు, నగరంలోని వివిధ ఆకర్షణలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. ముఖ్యంగా, స్థానికంగా నివసించేవారు, రోజూ పార్కులకు వెళ్లేవారు ఈ సభ్యత్వ కార్డుల ద్వారా ప్రయోజనం పొందుతారు. ఈ కార్డుల అమలులో భాగంగా, క్యూఆర్ కోడ్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. దీనివల్ల ప్రవేశ ప్రక్రియ వేగవంతం అవుతుంది. అలాగే, ఈ కార్డులపైనే విశాఖపట్నం పర్యాటక విశేషాలను ప్రచారం చేయడం ద్వారా, మరిన్ని సందర్శనలను ప్రోత్సహించాలని యోచిస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా వీఎంఆర్‌డీఏ ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు.ఇప్పటివరకు విశాఖపట్నంలో పర్యాటకులు ప్రతి పర్యాటక ప్రదేశానికి విడివిడిగా టికెట్లు కొనుగోలు చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం వృధా అవ్వడమే కాకుండా, ఖర్చు కూడా పెరిగిపోయేది. అయితే, ఇకపై ఈ సమస్య ఉండదు. వీఎంఆర్‌డీఏ ఈ ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెట్టబోతోంది. ఈ కార్డుతో పర్యాటకులు అన్ని పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. సాధారణంగా, ఒక పెద్దవారు అన్ని పర్యాటక ప్రదేశాలను సందర్శించాలంటే టికెట్ల కోసం రూ.485 ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే పిల్లలకైతే రూ.250 అవుతుంది. కానీ, ఈ కొత్త ఇంటిగ్రేటెడ్ కార్డును తీసుకుంటే, పెద్దలు కేవలం రూ.250 నుండి రూ.300 మధ్యలోనే అన్ని ప్రదేశాలను చూడగలుగుతారు.ఈ కొత్త విధానం అమలులోకి రావడానికి మరో రెండు నెలల సమయం పట్టనుంది. దీనికోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా, ప్రతి పర్యాటక ప్రదేశంలో టికెట్ల కోసం నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా, ఈ కార్డుతో పర్యాటకులు తమకు నచ్చిన కొన్ని ప్రదేశాలను కూడా ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డులో క్యూఆర్ కోడ్ సౌకర్యం కూడా ఉంటుంది. దీని సహాయంతో, ఎవరు ఎన్నిసార్లు ఏ ప్రదేశాన్ని సందర్శించారనే వివరాలను కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఇది పర్యాటకుల సంఖ్యను అంచనా వేయడానికి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు. ఈ కొత్త విధానం విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊపునిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# 2029 ఎన్నికల కోసం వ్యూహరచనలు




**కడప డిసెంబర్ 6, పెన్ పవర్:** జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అది కూడా ఇక్కడ కాదు. పక్క రాష్ట్రంలో ఉండి 2029 ఎన్నికల్లో ఎలా గెలుపొందాలి అనే దానిపై వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లికి వస్తున్నారు. మధ్యలో విదేశీ పర్యటనలతో పాటు విపత్తులు సమయంలో మాత్రం తాడేపల్లి ముఖం చూడడం లేదు. కానీ ఇటీవల మాత్రం తాడేపల్లి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరు బయలుదేరే వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెడుతున్నారు. అందులో వారాంతపు అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాలు కంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకి ఎక్కువగా పరిమితం అవుతున్నారు. లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు అంటూ కొన్ని రకాల విమర్శలు అయితే చేస్తున్నారు. కానీ బెంగళూరులోనే ఎక్కువగా గడుపుతుండడం పై సొంత పార్టీ శ్రేణుల్లో కూడా విస్మయం వ్యక్తం అవుతుంది.పార్ట్ టైం నేతలు అంటూ చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేసేవారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయన చేస్తోంది కూడా అదే. 2019 నుంచి 2024 మధ్య చంద్రబాబు తో పాటు పవన్ ఎక్కువగా హైదరాబాదు నుంచి వచ్చేవారు. దానిని గుర్తు చేస్తూ పార్ట్ టైం లీడర్స్ అంటూ వ్యాఖ్యానించేవారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్ విడిచి పెట్టడం లేదు. అయితే అక్కడ ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు ఆ మధ్యలో ప్రచారం సాగింది. ఎందుకంటే అక్కడ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా. అందుకే అప్పట్లో అలా ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి డీకే శివకుమార్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అందుకే ఇప్పుడు సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.బెంగళూరు యలహంక ప్యాలెస్ కునేషనల్ మీడియా ప్రతినిధులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు పేరు మోసిన మీడియా ఛానల్ ప్రతినిధులు ఎక్కువగా వస్తున్నట్లు బెంగళూరు వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 2019 నుంచి 2024 మధ్య ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి నేషనల్ మీడియాతోనే టచ్ లో ఉండేవారు. ఓ పేరు మోసిన ఛానల్ అయితే ప్యాకేజీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అందుకే 2024 ఎన్నికల వరకు ఎటువంటి సర్వే నేషనల్ మీడియా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఇచ్చేవి. కానీ ఎన్నికల ముంగిట వాటి పరిస్థితి మారింది. ఎందుకంటే ప్రజాభిప్రాయం చెప్పాలి. లేకుంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందుకే వాస్తవ ఫలితాలు అప్పట్లో ఇచ్చాయి నేషనల్ మీడియా సంస్థలు. అయితే ఇప్పుడు అదే నేషనల్ మీడియా సంస్థలు ఎలాహంక ప్యాలెస్ కు క్యూ కడుతుండడంతో.. తప్పకుండా అనుకూల ఫలితాలతో సర్వేలు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ రెండేళ్ల కూటమి పాలనపై ఫలితాలు వెల్లడించినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనితీరు మెరుగుపడిందని చెప్పినా అది యలహంక ప్యాలెస్ ఒప్పందాలేనని స్పష్టమవుతుంది.

# టీడీపీ వశమైన మండలి

**విజయవాడ డిసెంబర్ 6, పెన్ పవర్:** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ కూటమి పావులు కదుపుతోంది. ఇటువంటి సమయంలో శాసనమండలిలో ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం వైపు శాసనమండలి చైర్మన్ మొగ్గు చూపుతున్నారు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి చైర్మన్. ఆ రాజీనామాలు ఆమోదిస్తే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుతుంది. మరికొందరు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి శాసనమండలిని తమ వైపు తిప్పుకోనుంది కూటమి ప్రభుత్వం. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతుంది. ఇన్ని రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదించకపోవడానికి అదే కారణం. కోర్టు జోక్యంతో ఇప్పుడు ఓ అయిదుగురు రాజీనామాలకు చైర్మన్ ఆమోదం తెలిపారు. అయితే జాకీయాఖానం రాజీనామాతో పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఉపసహరించుకున్నారు. ఎందుకంటే ఆమెకు మరో ఆరు నెలల మాత్రమే పదవీకాలం ఉంది. ఆమె రాజీనామా చేసిన ఉప ఎన్నిక రాదట.శాసనమండలి ద్వారా రాజకీయాలను చేయాలనుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఆ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన నాటికి శాసనమండలిలో ఆ పార్టీకి ఉన్న బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఈ 18 నెలల కాలంలో ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేశారు. దీంతో వైసిపి బలం 32 కు చేరుకుంది. అయితే తాజాగా ఈ ఐదుగురు ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదంతో ఆ సంఖ్య 27కు చేరుకోనుంది. అయితే ఇదే అదునుగా మరో నాలుగురు ఐదుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయిస్తే.. కూటమి బలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే అధిగమిస్తుంది. ఆ మరు క్షణం మాత్రం శాసనమండలి కూటమి వశం అవుతుందిశాసనమండలి చైర్మన్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు ఉన్నారు. ఆయన పదవీకాలం 2028 చివరి వరకు ఉంది.

ఆపై శాసనమండలి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలం చెక్కుచెదరకూడదని వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించలేదు మోసేన్ రాజు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేత. అయితే కూటమికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెక్ పెట్టేందుకు శాసనమండలి నివేదికగా చేసుకుంది. అందుకే శాసనమండలి పై ఫుల్ ఫోకస్ పెట్టింది కూటమి. ఈ ఐదుగురు రాజీనామాను అధికారికంగా ఆమోదించిన మరుక్షణం మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేసే అవకాశం ఉంది. వారి రాజీనామాలను సైతం ఆమోదిస్తే శాసనమండలిని చేజిక్కించుకోనుంది తెలుగుదేశం కూటమి. అయితే మున్ముందు రాజకీయ పరిణామాలు మరింత ముదిరే అవకాశాలు మాత్రం ఉన్నాయి.

# బుగ్గన నుంచి ధర్మాన వరకూ అందరూ సైలెంట్




**కర్నూలు, డిసెంబర్ 6, పెన్ పవర్:** ఏపీలో అధికార పార్టీ అగ్రనేతలు తమ ఎమ్మెల్యేలను దారిన పెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ అలాంటి రాజకీయ పరిస్థితుల్ని క్యాష్ చేసుకునే పరిస్థితుల్లోలేదు. 2024 ఎన్నికల్లో ఊహించని ఓటమి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్ట్ టైమ్ రాజకీయాలు చేస్తున్నారు. బెంగళూరుకు స్థిరనివాసం మార్చారు. వారానికి రెండు, మూడు రోజులే తాడేపల్లికి వస్తున్నారు. సీనియర్ నేతలు కూడా అలాగే ఉన్నారు. కొంత మంది ప్రెస్ మీట్లకు పరిమితమైతే చాలా మంది ఆ పని కూడా చేయడం లేదు. దీంతో వైసీపీ రాజకీయం పూర్తి స్తబ్దుగా మారిపోయింది. పార్టీ ఓడిపోయాక.. కొంత మంది నేతలు పార్టీ వీడిపోయారు. పార్టీలో ఉన్న వారు యాక్టివ్ గా లేరు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ధర్మాన సహా ఎవరూ రాజకీయాలు చేయడం లేదు. బొత్స సత్యనారాయణ అప్పుడప్పుడు మీడియా సమావేశాలు పెడుతున్నారు. దీనికి కారణం జగన్ తీరేనని పార్టీ నేతలు చెబుతున్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఎవరి సూచనలను తీసుకోలేదు. కనీసం ఫీడ్ బ్యాక్ కూడా తీసుకోలేదు. ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకోవడంతో పార్టీ ఘోరంగా దెబ్బతిన్నది. సీనియర్ నేతలు కూడా జగన్ పరిపాలన తీరుతో నొచ్చుకున్నారు. అందుకే తర్వాత సైలెంట్ అయ్యారు. వైసీపీలో సీనియర్ నేతలు బయటకు రావడం లేదని పార్టీ కార్యక్రమాలను పట్టించుకోవడం ఇటీవల జగన్ తాడేపల్లికి పిలిపించుకుని క్లాస్ పీకుతున్నారన్న ప్రచారం జరిగింది. అయితే అలాంటి నేతలు నోరు మెదిపితే కేసులు పడతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. జోగి రమేష్ నుంచి రోజా వరకూ అందరి కథ అదే. జోగి రమేష్ కొన్నాళ్లు జైలుకెళ్లకుండా పోరాడారు కానీ తర్వాత తప్ప లేదు. కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ ఇలా నోరున్నా నెతలంతా ఇప్పుడు వీలైనంత మౌనం పాటిస్తున్నారు. పేర్నినానితో పాటు అంబటి రాంబాబు మాత్రమే ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. వీరంతా గతంలో టీడీపీ నేతల్ని ఇష్టం వచ్చినట్లుగా తిట్టిన వారే. వైఎస్ఆర్‌సీపీలో సీనియర్ నేతల చురుకుతనం లేకపోవడానికి మరో ప్రధాన కారణం సజ్జల రామకృష్ణారెడ్డి పెత్తనం. జగన్ చుట్టూ ' కోటరీ ఉందని .. వారే నిర్ణయాలు తీసుకుంటూ, సీనియర్ నేతలు, కార్యకర్తలు జగన్‌ను కలవకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ కోటరీకి నాయకుడు సజ్జల అని చెబుతారు. పార్టీ పరమైన నిర్ణయాలను జగన్ పట్టించుకోవడం లేదు. అంతా సజ్జలే చేస్తున్నారు. సజ్జల ఆదేశాలను తాము పాటించడం ఏమిటని సీనియర్ నేతలు కార్యక్రమాలు తగ్గించుకున్నారు. పార్టీ అధినేత జగన్ గతంలోజిల్లాలు పర్యటిస్తామని చెప్పారు.కానీ ఇప్పుడు అలాంటి ఆలోచనలు పెట్టుకోవడం లేదు. జగన్ పార్ట్ టైమ్ గా రాష్ట్రానికి వచ్చి పోతూంటే..తాము మాత్రం ఎందుకు కష్టపడాలని సీనియర్లు అనుకుంటున్నారు. వారందరికీ జగన్ మళ్లీ పూర్తి స్థాయి రాజకీయాలు చేస్తేనే ధైర్యం వస్తుంది. కానీ జగన్ పాదయాత్ర వరకూ మళ్లీ పూర్తి స్థాయి రాజకీయాలు చేసే అవకాశాల్లేవని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

# డోనర్స్.. షాకిచ్చారు...

**విజయవాడ, డిసెంబర్ 6, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, వైసీపీకి విరాళాలు భారీగా తగ్గాయి. వైసీపీకి కూడా అంతే స్థాయిలో తగ్గాయి. 2024 లో జరిగిన ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఈ రెండు పార్టీల విషయంలో విరాళాలు భారీగా తగ్గడంపై పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి అధికమొత్తంలో విరాళాలు అందుతాయి. కొంత మొత్తం ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో నూ లభిస్తాయి. అయితే 2024 జూన్ నెలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ విరాళాలు తగ్గాయి. అదేసమయంలో మిత్ర పక్షంగా ఉన్న జనసేనకు 25.33 కోట్ల రూపాయలు అందాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టిడిపి విరాళాలు తగ్గినట్లు కనిపిస్తుంది. ప్రముఖ ఫార్మా కంపెనీ నాట్కో రెండు పార్టీలకూ ప్రధానంగా విరాళాలను అందించింది.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో 83 కోట్లకు పైగా విరాళాలు వచ్చాయి. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 100 కోట్ల రూపాయలకు పైగా ఉంది. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న జనసేన పార్టీకి 2024%-%25లో 25.33 కోట్లకు పైగా విరాళాలు పొందినట్లు తెలిపింది. ఫార్మా సంస్థ నాట్కో విరాళాల్లో ఎక్కువ మొత్తాన్ని విరాళం రూపంలో అందించింది. నాట్కో సంస్థ తెలుగుదేశం పార్టీకి ఏడు కోట్ల రూపాయలు, జనసేనకు 1.5 కోట్ల రూపాయలను విరాళంగా అందించింది.మరోవైపు తెలుగుదేశం పార్టీకి 2023%-%24లో మొత్తం 100 కోట్లకు పైగా పొందగా,

అందులో 33 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చాయి. విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 2024%-%25లో మొత్తం 140 కోట్లకు పైగా విరాళం రూపంలో దక్కాయి. అందులో 113 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల మార్గంలో వచ్చాయి. నాట్కో ఫార్మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా 10 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చింది. గత జూన్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ భారీ ఓటమి చవిచూసిన తర్వాత, ఈ పార్టీకి వచ్చిన మొత్త విరాళాలు 3.94 కోట్ల రూపాయలకే పరిమితమయ్యాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి 126 కోట్ల రూపాయలు విరాళం తగ్గడం విశేషం. అందుకు ప్రధాన కారణం అధికారంలో లేకపోవడమే.

# డికాక్ సెంచరీతో నాలుగు రికార్డ్స్ బ్రేక్.. జయసూర్య, సంగక్కర, సచిన్ సరసన సఫారీ వికెట్ కీపర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డి కాక్ ఇండియాతో మ్యాచ్ అంటే ఎలా చెలరేడుతాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

ముఖ్యంగా కెరీర్ ప్రారంభం నుంచి టీమిండియాపై సెంచరీలతో చెలరేగుతూ వచ్చాడు. ఇండియాతో జరుగుతున్న మూడో వన్డేలో 86 బంతుల్లో 106 పరుగులు చేసి పలు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. శనివారం (డిసెంబర్ 6) విశాఖపట్నం వేదికగా డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ఘనతలను ఈ ప్రొటీస్ వికెట్ కీపర్ అందుకున్నాడు.

**వన్డేల్లో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సెంచరీలు:**
వైజాగ్ లో సెంచరీతో డికాక్ ఒక ఆల్ టైమ్ రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియాపై వన్డేల్లో 7 సెంచరీలు కొట్టిన డికాక్.. ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా జయసూర్యతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇండియాపై డివిలియర్స్, రికీ పాంటింగ్, సంగక్కర వన్డేల్లో 6 సెంచరీలు కొట్టి రెండో స్థానంలో ఉన్నారు.

**స్వదేశంలో కాకుండా వేరే దేశంలో అత్యధిక సెంచరీలు:**
వన్డేల్లో ఇండియా గడ్డపై 7 సెంచరీలు చేసిన డికాక్..స్వదేశంలో కాకుండా వేరే దేశంలో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా సచిన్, సయీద్ అన్వర్, డివిలియర్స్, రోహిత్ శర్మల సరసన చేరాడు. సచిన్, అన్వర్ యూఏఈలో 7 సెంచరీలు కొడితే.. రోహిత్ శర్మ ఇంగ్లాండ్ లో.. డివిలియర్స్ ఇండియాలో ఈ ఘనత సాధించారు.

**వికెట్ కీపర్ గా అత్యధిక సెంచరీలు:**
వన్డేల్లో స్పెషలిస్ట్ వికెట్ కీపర్ గా అత్యధిక సెంచరీలు (23) చేసిన ప్లేయర్ గా సంగక్కరతో కలిసి డికాక్ అగ్రస్థానంలో ఉన్నాడు. షాయ్ హోప్ (19), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (16), జోస్ బట్లర్ (11), ఎబి డివిలియర్స్ (10), ఎంఎస్ ధోని (10) వరుసగా మూడు, నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు.

**ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సెంచరీలు చేసిన వికెట్ కీపర్:**
ఇండియాపై 7 సెంచరీలతో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్ గా డికాక్ నిలిచాడు. ఆస్ట్రేలియా దిగ్గజం గిల్ క్రిస్ట్ శ్రీలంకపై ఆరు సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇలా ఒక్క సెంచరీతో డికాక్ ఏకంగా నాలుగు రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు.

తొలి రెండు వన్డేల్లో విఫలమైన డికాక్ నిర్ణయాత్మక మూడో వన్డేలో చెలరేగాడు. ఆరంభంలోనే రికెల్ టన్ వికెట్ కోల్పోవడంతో జాగ్రత్తగా ఆడిన ఈ వికెట్ కీపర్.. ఆ తర్వాత క్రమంగా బ్యాట్ ఝుళిపించాడు. బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రెండో వికెట్ కు కెప్టెన్ బవుమాతో కలిసి 113 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న డికాక్.. హాఫ్ సెంచరీ తరువాత దూకుడు పెంచాడు. 30 ఓవర్లో హర్షిత్ రాణా బౌలింగ్ లో సిక్సర్ కొట్టి 80 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. సెంచరీ తర్వాత ప్రసిద్ కృష్ణ ఒక యార్కర్ తో డికాక్ ను ఔట్ చేసి భారత జట్టుకు బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. ఓవరాల్ గా 86 బంతుల్లో 106 పరుగులు చేసి ఔటయ్యాడు.

# కుల్దీప్, ప్రసిద్ సూపర్ బౌలింగ్ షో.. భారీ స్కోర్ చేయలేక చతికిల పడ్డ సౌతాఫ్రికా



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేలో టీమిండియా బౌలర్లు రాణించారు. శనివారం (డిసెంబర్ 6) విశాఖపట్నం వేదికగా డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో ప్రత్యర్థి సౌతాఫ్రికాను ఒక మాదిరి స్కోర్ కే పరిమితం చేశారు. కుల్దీప్ యాదవ్ స్పిన్ మ్యాజిక్ కు తోడు.. ప్రసిద్ కృష్ణ తన పేస్ తో విజృంభించడంతో సఫారీలను భారీ స్కోర్ చేయకుండా అడ్డుకున్నారు. మరోవైపు ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో సౌతాఫ్రికా 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బవుమా 48 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమిండియా బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ తలో నాలుగు వికెట్లు పడగొట్టారు. జడేజా, అర్షదీప్ సింగ్ తలో వికెట్ తీసుకున్నారు.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాకు తొలి ఓవర్లోనే అర్షదీప్ సింగ్ బిగ్ షాక్ ఇచ్చాడు. ఓపెనర్ రికెల్ టన్ ఔట్ చేసి టీమిండియాకు తొలి వికెట్ అందించాడు. ఆరంభంలోనే రికెల్ టన్ వికెట్ కోల్పోవడంతో కెప్టెన్ బవుమా, వికెట్ కీపర్ డికాక్ ఆచితూచి ఆడారు. ఆ తర్వాత క్రమంగా వీరిద్దరూ బ్యాట్ ఝుళిపించాడు. బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రెండో వికెట్ కు కెప్టెన్ బవుమా, డికాక్ కలిసి 113 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని జడేజా విడగొట్టి ఇండియాకు రెండో వికెట్ అందించాడు.

మాథ్యూ బ్రీట్జ్కేతో కలిసి డికాక్ మరో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న డికాక్.. హాఫ్ సెంచరీ తరువాత దూకుడు పెంచాడు. 30 ఓవర్లో హర్షిత్ రాణా బౌలింగ్ లో సిక్సర్ కొట్టి 80 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. బ్రీట్జ్కే వికెట్ ప్రసిద్ కృష్ణ పడగొట్టడంతో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ గాడి తప్పింది. ఆతర్వాత వెంటనే ఒక అద్భుత యార్కర్ తో డికాక్ ను బౌల్డ్ చేశాడు. వేగంగా ఆడే క్రమంలో వరుస విరామాల్లో వికెట్లను కోల్పోతూ వచ్చింది. బ్రేవీస్ (29), జాన్సెన్ (17), కార్బిన్ బాష్ (9) స్వల్ప వ్యవధిలో ఔటవ్వడంతో సౌతాఫ్రికా భారీ స్కోర్ చేయలేక 270 పరుగులకు ఆలౌటైంది.

# జైస్వాల్ సెంచరీ.. మూడో వన్డేలో భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం




**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం: దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. విశాఖపట్నంలో జరిగిన మూడో వన్డేలో టీమ్‌ఇండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సఫారీలు 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటయ్యారు. ఈ లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 39.5 ఓవర్లలోనే ఒకే వికెట్ కోల్పోయి ఛేదించింది. యశస్వి జైస్వాల్ (116లిబీ 121 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్) శతకం బాదగా.. రోహిత్ శర్మ (75బీ 73 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (65లిబీ 45 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. రోహిత్, జైస్వాల్ తొలి వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జైస్వాల్, కోహ్లీ అభేద్యమైన రెండో వికెట్‌కు 84 బంతుల్లో 116 పరుగులు జోడించి భారత్‌కు ఘన విజయం అందించారు.

సౌతాఫ్రికా బ్యాటర్లలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (106బీ 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) సెంచరీ చేయగా.. తెంబా బావుమా (48బీ 67 బంతుల్లో 5 ఫోర్లు) రాణించాడు. డెవాల్డ్ బ్రెవిస్ (29), మాథ్యూ బ్రిట్జ్కే (24), కేశవ్ మహరాజ్ (20లి), మార్కో యాన్సెన్ (17) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4, ప్రసిద్ధ్ కృష్ణ 4, అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# కాఖీ ధరించిన స్టార్ ఇంతేనా? ఇంతకు మించా?





ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో %--%స్పిరిట్%--% మొదలైన సంగతి తెలిసిందే. సినిమా షూటింగ్ కూడా మొదలైంది. ప్రభాస్ కూడా సెట్స్ కు వెళ్లడం ప్రారంభించాడు. ప్రస్తుతం డార్లింగ్ జపాన్ టూర్ లో ఉన్నాడు తిరిగొచ్చిన తర్వాత %--%స్పిరిట్%--% షూటింగ్ లో బిజీ అవుతాడు. అప్పటి నుంచి నిర్విరామంగా షూటింగ్ లో పాల్గొంటాడు. ఇదంతా రొటీన్ మ్యాటర్. మరి %--%స్పిరిట్%--% లో డార్లింగ్ లుక్ ఎలా ఉండబోతుంది? అన్నదే ఆసక్తికరం. %--%స్పిరిట్%--% లో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నాడు. మరి సందీప్ లుక్ పరంగా కొత్తగా ట్రై చేస్తాడా? లేక తాజా లుక్ లోనే కాఖీ వేయిస్తాడా? అన్నది చూడాలి.

**రెండు సినిమాల్లో ఒకేలా:**
ప్రస్తుతం ప్రభాస్ జపాన్ టూర్ లో ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇందులో - రాజాసాబ్- లుక్ లోనే కనిపిస్తున్నాడు. ఆ సినిమా కోసం స్లిమ్ గా మారిన సంగతి తెలిసిందే. వాటిలో వింటేజ్ డార్లింగ్ కనిపిస్తున్నాడు. -సలార్- కల్కి- చిత్రాల్లో లుక్ పరంగా పెద్దగా మార్పులు చేయలేదు. ఉన్న లుక్ తోనే చుట్టేసారు. కానీ మారుతి మాత్రం తన కథకు తగ్గట్టు మౌల్డ్ చేసుకున్నాడు. -ఫౌజీ- కోసం హను రాఘవపూడి లుక్ పరంగా పెద్దగా కసరత్తులు చేయలేదు. తన కాన్సెప్ట్ తగ్గట్టు డిజైన్ చేసుకుని పట్టాలెక్కించాడు.

**-యానిమల్- లుక్ కొత్తగా:**
దీంతో సందీప్ లుక్ పరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటాడు? అన్నదే చర్చ. సందీప్ తొలి సినిమా -అర్జున్ రెడ్డి-లో హీరో కాలేజ్ స్టూడెంట్ కావడంతో? అదే లుక్ లో విజయ్ ని హైలైట్ చేసాడు. క్యారెక్టర్ ని మాత్రమే స్ట్రాంగ్ గాచూపించాడు. కానీ -యానిమల్- విషయానికి వచ్చే సరికి అందులో హీరో రణబీర్ కపూర్ కి ఓ కొత్త లుక్ ఇచ్చాడు. లాంగ్ హెయిర్ స్టైల్...కళ్లకు అద్దాలు...సన్నివేశాలకు తగ్గట్టు హీరో వెయిట్ లాస్ అవ్వడం..గెయిన్ అవ్వడం జరిగింది. పూర్తిగా క్యారెక్టర్ కు....ఆ సినిమా టైటిల్ కు తగ్గట్టు రణబీర్ లుక్ లో చాలా మార్పులే చేసాడు.

**డార్లింగ్ కోసం స్పెషల్ లుక్:**
తాజాగా -స్పిరిట్- పోలీస్ స్టోరీ అయినా ? ఆ కథను సందీప్ కొత్తగానే చెబుతాడు. రెగ్యులర్ పోలీస్ స్టోరీలకు భిన్నంగా ఆ చిత్రం ఉంటుంది. ప్రభాస్ పాత్ర చాలా స్ట్రాంగ్ గా ఉంటుంది. పోలీస్ సిస్టమ్ అన్నది కూడా హీరో చేతుల్లో ఉంటుంది. అవసరం మేర సందీప్ హీరో ఆ సిస్టమ్ ను బ్రేక్ చేసేలా ఉంటాడు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని సందీప్ హీరో లుక్ విషయంలోనూ వ్యవహరించాల్సి ఉంటుంది. మరి ప్రభాస్ ని ఎంత స్టైలిష్ గా..ఇన్నో వేటిగ్ గా చూపిస్తాడు? అన్నది చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com